నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 25, మే 2024 16 పేజీలు


## ప్రాణాలు పోతున్నా స్పందించరా..

- చెరువు మట్టి తోలకాలపై స్పందన లేని అధికారులు
- యథేచ్ఛగా చెరువు మట్టి వ్యాపారం
- మట్టి ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి



మధ్యపేజీలో...



## నేటితో ప్రచారానికి ఫుల్ స్టాప్

- పోల్ చిట్టీల పంపిణీ పూర్తి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 203 పోలింగ్ కేంద్రాలు
- రాజకీయపక్షాల ముఖ్య నేతల సుడిగాలి పర్యటనలు
- రికార్డెడ్ వాయిస్‌తో ఫోన్ కాల్స్
- పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట: నల్లగొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచార పర్వం నేటితో ముగియనుంది. 20 రోజులుగా వివిధ పార్టీల అభ్యర్థులు ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. మూడు ఉమ్మడి జిల్లాలోని 34 నియోజకవర్గాలలో రాజకీయ పక్షాల ముఖ్య నేతలు సుడిగాలి పర్యటనలు నిర్వహించారు. గ్రాడ్యుయేట్లతో సమావేశాలను నిర్వహించి గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. కాళ్లకు బలపాలు కట్టుకొని నియోజవకవర్గాలన్నీ చుట్టుముట్టి వచ్చారు. పోటా పోటీగా ప్రచారం చేశారు. పట్టభద్రులు, విద్యావంతులు, మేధావులతో సమావేశాలు నిర్వహించి సమర్థులకు పట్టం కట్టాలని ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలని కోరారు. 52 మంది బరిలో నిలవగా మూడు ప్రధాన రాజకీయ పక్షాల అభ్యర్థుల మధ్య పోటీ గట్టిగా జరుగుతుంది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభర్యర్థి రాకేష్ రెడ్డి, బీజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిలు ఒక్కొక్క నియోజకవర్గాన్ని రెండు పర్యాయాలు పర్యటించి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయా పార్టీల ముఖ్య నేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాటల యుద్ధాన్ని కొనసాగించారు.

2లో...



## అభూత కల్పనలతో అధికారంలోకి

- ఆడపడుచులకు ఇస్తామన్న స్కూటీలు అడ్రస్ లేవు
- తులం బంగారం ఊసే లేదు
- ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టింది టీఆర్ఎస్
- కాంగ్రెస్‌ను మట్టి కరిపించండి
- పట్టభద్రుల సమావేశాల్లో మాజీ మంత్రి కేటీఆర్

ప్రభాతవార్త, సూర్యాపేట : అమలకు నోచని హామీలు ఇచ్చారు. అడూత కల్పనలు సృష్టించారు. ఇంద్రజాలాన్ని ప్రదర్శించారు. ఆడపడుచులకు ఇస్తామన్న స్కూటీలు అడ్రస్ లేవు. తులం తులం బంగారం ఊసే లేదు. బోనస్ ప్రకటపై మంత్రులు మాట్లాడుతున్న మాటలకు పొంతన లేదు. అబూత కల్పనలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు

2 లో..



## యథేచ్ఛగా మట్టి దందా..!

- రైతుల పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపారులకే మట్టి అమ్మకం
- పదుల సంఖ్యలో జేసీబీలు .. వందల సంఖ్యలో ట్రాక్టర్లు
- వేల ట్రక్కుల మట్టి అమ్మకం
- తమ్మర చెరువును తోడేస్తున్న మట్టి మాఫియా
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- ఉన్నతాధికారులు స్పందించాలని రైతుల వినతి

కోదాడ, ప్రభాతవార్త : చెరువుల్లో మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా చట్టంలో ఉన్న లొసుగులను అడ్డుపెట్టుకుని పదుల సంఖ్యలో జేసీబీలు, వందల సంఖ్యలో ట్రక్టర్‌లతో వేల ట్రిప్పుల మట్టిని అక్రమంగా తరలిస్తున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్టణంలో, మండలంలో చర్చనీయాంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని తమ్మర చెరువు, మండల పరిధిలోని రామలక్ష్మీపురం, ఎర్రవరం, తదితర గ్రామాల పరిధిలో ఉన్న చెరువుల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ బినామీలతో చెరువులో మట్టిని వెంచర్లలో చదును చేసేందుకు వాడుతున్నారు. చెరువులోని పూడిక మట్టిని రైతుల ఉపయోగం నిబంధనల మేరకు రైతులు తోలుకునే అవకాశం ఉందనే నిబంధనని అడ్డుపెట్టుకుని వేలాది ట్రాక్టర్లకు మట్టిని రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకుంటున్నారు.





## గరిడేపల్లి ఆరోగ్యకేంద్రానికి అనారోగ్యం



ఖాళీగా ఉన్న వైద్యాధికారి గది

2లో...

గరిడేపల్లి,ప్రభాతవార్త : రోగులకు వైద్యం అందించాల్సిని గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అనారోగ్యం పాలైంది...ఈ ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది నెల నాడు వేతనం మాత్రం తీసుకుంటున్నారు....కాని విధులకు మాత్రం హాజరు కావటం లేదు....ఎవరైనా ఇదేమిటి అని అడుగుతే ఒకే ఒక సమాధానం వస్తుంది. అదేమిటంటే...ఫీల్డ్‌కు వెళ్లారు అని....అడిగేవారే లేకుంటే ఇంకేముందు....తప్పించుకునేందుకు సవాలక్ష మార్గాలు...నిత్యం ఎంతోమంది రోగులు ఆసుపత్రికి వస్తుంటే వైద్యం అందించే డాక్టర్ ఉండరు....మిగిలిన సిబ్బంది ఉండరు...పేరుకు ఈ ఆరోగ్యకేంద్రంలో పది మంది పనిచేస్తున్నారు. కాని విధులకు మాత్రం కేవలం ఇద్దరు, ముగ్గురు మాత్రమే ప్రతిరోజు విధులకు హాజరవుతున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమవుతుంది.

- డాక్టర్ రారు.. సిబ్బంది రారు
- పేరుకు పదిమంది ముగ్గురే హాజరు
- జిల్లా అధికారి తనిఖీలో బట్టబయలు
- విధులకు డుమ్మా అయినా సంతకాలు...?

# నేటితో ప్రచారానికి ఫుల్ స్టాప్

మొదటి పేజీ తరువాయి

ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలను సంధించుకున్నారు. పట్టభద్రులు మానరతం అందరూ ఇచ్చిన హామీలను వింటూ ఎవరికి ఓటు వేయాలనేది నిర్ణయించుకుంటున్నారు. కాంగ్రెస్ తరపున మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సారి తమకు అవకాశం కల్పించాలని ఓటర్లను కోరారు. అదేవిధంగా బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులు తారక రామారావు, హరీష్‌రావు, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్, నాయకులు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడైన రాకేష్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. వరుసగా మూడవసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో కేటీఆర్ ధ్వజమెత్తారు. అదేవిధంగా శుక్రవారం బీజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కోదాడలో జరిగిన సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేటలో కడుడా ప్రాతినిధ్యం సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము విఫలమైందన్నారు. రుణమాఫీ అనుకున్న గడువులో అమలు చేయలేదని, రాజకీయ లబ్ది పొందేందుకు ఆగస్టు 15 నాటికి 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారన్నారు. దేశంలో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందన్నారు. బీజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి మొదటి నుంచి పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించినందున గెలిపించాలని కోరారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నామినేషన్ల దాఖలు చేసినప్పటి నుంచి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ముఖ్య నేతలు లక్ష్మణ్, ఈటెల రాజేందర్, డీకే అరుణ, బీజెపి పార్టీ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొన్నారు. పట్ట బద్రులను కలిసి అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రస్తుతము వివిధ పార్టీల అభ్యర్థులు రికార్డెడ్ వాయిస్‌తో ఫోన్ కాల్స్ చేస్తూ పట్ట బద్రులను ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. పట్టభద్రుల ఫోన్ నెంబర్లను సేకరించి రికార్డెడ్ వాయిస్‌తో ఫోన్ కాల్స్ ను మోత మోగిస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఫోన్లు చేస్తూ కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. పట్టభద్రుల ఏ పార్టీకి అనుకులంగా ఉన్నారో కూడా తెలుసుకొని మరి ఫోన్లు చేస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునే ప్రక్రియ ఇంకా ప్రారంభించలేదు. రానున్న రెండు రోజుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు గిఫ్టులు, డబ్బు పంపిణీ చేసే అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు. ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో తీవ్ర పోటీ నెలకొంది. ఈ క్రమంలో ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఇది ఇల్లా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో 203 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 52 మంది అభ్యర్థులు బరిలో నిలవగా జంబో బ్యాలెట్‌ను సిద్ధం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,65,778 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చారు. పోలింగ్ కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చి ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలో 13 మంది ఓపిఒలు శిక్షణకు హాజరు కాకపోవడంతో జిల్లా కలెక్టరన ఎస్ వెంకట్రావు వారిని సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. సెక్టార్ అధికారులు, పిఒ, ఏపీవో, ఓపిఒ తదితర సిబ్బందిని నియమించి ఎన్నికలకు సమాయత్తం చేశారు. ఎన్నికల సామాగ్రిని సిద్ధం చేసి ఈ నెల 26న జిల్లా కేంద్రాలల్లో పంపిణీ చేయనున్నారు. ఇది ఇలా ఉండగా శాసనమండలిని పెద్దల సభ అని అంటారు. 40 మంది ఈ సభలో సభ్యులుగా ఉంటారు. 14 మంది ఎమ్మెల్యేల ద్వారా, మరో 14 మంది స్థానిక సంస్థల నుండి, ముగ్గురు పట్టభద్రుల నుండి, మరో ముగ్గురు ఉపాధ్యాయుల నుండి ఎన్నికవుతారు. ఆరుగురు సభ్యులను గవర్నర్ నామినేట్ చేస్తారు. మొత్తం 40 మంది ఎమ్మెల్సీలుగా శాసనమండలిలో కొనసాగుతారు. నేటి సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగియనున్నందున వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రచారాన్ని నిర్ణయించిన సమయంలో నిలిపివేయాలని లేని పక్షంలో ప్రచారానికి ఫుల్ స్టాప్ పడుతుండడంతో గ్రాడ్యుయేట్స్ ఎవరిని ఆశీర్వదిస్తారో వేచి చూడాలి.

# యథేచ్ఛగా మళ్ళీ మట్టి దందా ..!

మొదటి పేజీ తరువాయి





పట్టణ శివారులోని తమ్మర బైపాస్ సమీపంలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి తన వెంచర్‌కు 15000 ట్రక్కుల మట్టిని కావాలని కోరగా సదరు మట్టి దందా వ్యాపారులు సమీపంలో ఉన్న తమ్మర చెరువును ఎంచుకుని ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తుల సహాయంతో ఐదు జేసీబీలు, 120 ట్రాక్టర్లతో రాత్రి, పగళ్ళు తేడా లేకుండా తమ్మర చెరువులోని వేలాది ట్రాక్టర్ల మట్టిని తరలిస్తున్నారు.

ఈ విషయమై స్థానిక రైతులు, ఇరిగేషన్ అధికారులను చరవాణిలో సంప్రదించినా వారు స్పందించ లేదని చెబుతున్నారు. అదేవిధంగా కోదాడ పెద్ద చెరువులో సైతం పూడిక తీత పేరుతో మట్టిని త్రోడి రియల్ ఎస్టేట్ వెంచర్లకు విక్రయించడంతో పాటు శిఖం భూములను సైతం పూడ్చుతున్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం మట్టి త్రవ్వకాలకు చెరువు సంఘం వ్యతిరేకిస్తున్నప్పటికి సంఘంలోని కొద్ది మంది సభ్యులు తెరవెనుక సంఘం వ్యతిరేకిస్తున్నప్పటికి సంఘంలోని కొద్ది మంది సభ్యులు తెరవెనుక ఉండి ఈ మట్టి త్రవ్వకాలను ప్రోత్సహిస్తున్నారని పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

### మండల పరిధిలో మట్టి దందా ...

మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో బాల ఉగ్రనరసింహా స్వామి వారి దేవస్థానం ఏర్పాటు జనాధారణ పొందిన తరువాత ఆ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఊపందుకుంది. దీంతో కోదాడ నుంచి మేళ్ళ చెరువు ప్రధాన రహదారి వెంట అనేక వెంచర్లు వెలిశాయి. రామలక్ష్మీపురం, ఎర్రవరం, గణపవరం, గ్రామాల పరిధిలోని చెరువుల్లో తమ ఇష్టానుసారంగా ఎటువంటి అనుమతులు లేకుండా జేసీబీలని ఏర్పాటు చేసుకుని వందలాది ట్రాక్టర్లతో మట్టిని రియల్ ఎస్టేట్ వెంచర్లకు తరలిస్తున్నారు. కాగా రైతులు తమ అవసరాల నిమిత్తం నాలుగు, ఐదు ట్రిప్పుల మట్టి కావాలని కోరినా .. వందలాది ట్రిప్పుల మట్టిని అదనపు డబ్బులతో కొనుగోలు చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మాత్రమే మట్టిని సరఫరా చేస్తూ, నామమాత్రపు డబ్బులు చెల్లించే రైతులకు మాత్రం వాటిని సరఫరా చేయకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాల రాకతో వ్యవసాయ సీజన్ సమీపిస్తున్న వేళ రైతులు తమ మట్టి అవసరాలను తీర్చుకోవడానికి మట్టి దందా వ్యాపారాలు చుట్టూ పదే పదే తిరగాల్సి వస్తుంది. ఇంత జరుగుతున్నా సంబంధిత ఇరిగేషన్ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ అటు వైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మట్టి వ్యాపారులకు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయని, మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మా వద్దకు ఏ అధికారి రారని, ట్రిప్పుల వారీగా ఎంతో కొంత చెల్లిస్తున్నామని మట్టిని తరలిస్తున్న వ్యాపారులు యధేచ్ఛగా మాట్లాడటం కొసమెరుపు.

ఏది ఏమైనప్పటికి రైతుల అవసరాల నిమిత్తం చెరువులోని పూడిక మట్టిని రైతుల పంట పొలాల్లో దిగుబడి పెంచేందుకు ఉపయోగపడుతుందనే సాకుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మట్టిని తరలించడాన్ని నియంత్రించి, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

### స్మశాన వాటిక కోసం అంటూ ...

తమ్మర చెరువు నుంచి ఒక పక్క రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం అక్రమంగా మట్టిని త్రవ్వి విక్రయిస్తూ అదే చెరువుకు వేరొక భాగాన శిఖం





భూమిని ఆక్రమించుకునేందుకు మట్టితో పూడ్చడం జరుగుతుంది. స్మశాన వాటికకు అవసరమై ఆక్రమించుకుంటున్నామంటూ బాహాటంగానే చెబుతున్నారు. ఇందుకోసం ఎవరి అనుమతులు తీసుకోలేదంటూ వారే తెలపడం విశేషం.

# గరిడేపల్లి ఆరోగ్యకేంద్రానికి ఆనారోగ్యం

మొదటి పేజీ తరువాయి



మండల కేంద్రంలోనే కాక కోదాడు, మిర్యాలగూడ ప్రధాన రహదారిపై ఉన్న ఈ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్వహణ ఇంత లోపభూయిష్టంగా ఉన్నదంటే వైద్య శాఖ జిల్లా అధికారుల పర్యవేక్షణ ఏవిధంగా ఉందో అర్థమవుతుంది... ఇక్కడ అంతా నాయిష్టం అన్న చందంగా పరిస్థితి తయారైంది. ఎంతోమంది రోగులు ఆరోగ్యకేంద్రానికి వచ్చి ఎవరు లేక వెనుదిరిగి పోతున్నారు. వచ్చిన రోగులకు ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా వైద్యం అందించేవారు ఉండటం లేదని ఆరోపిస్తున్నారు. ఆరోగ్యకేంద్రానికి రాకున్నా విధులకు హాజరు కాకున్నా రిజిస్టర్‌లో మాత్రం విధులకు వచ్చినట్లు సంతకాలు చేస్తున్నారు. ఈ సంతకాల తతంగాన్ని ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బంది ఒకరు నడిపిస్తున్నారంటే ఆసుపత్రి వైపుకు ఎవరు రారు అనే ధైర్యమా....లేక వచ్చినా మేనేజ్ చేసుకోవచ్చన్న నిర్లక్ష్యమా.... అనేది అధికారులకే తెలియాలి...ఇటీవల గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో ప్రజలకు విష జ్వరాలు సోకి అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయినా పట్టించుకున్న దాఖలాలు లేవు... పత్రికల్లో వార్తలు వచ్చినప్పుడు ఏదో హడావడి చేసి గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఫోటోలు దిగుతారు అంతే....మరుసటి రోజు నుంచి యదారాజా...తథాప్రజా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఒకవేళ ఆకస్మికంగా ఎవరైనా అధికారులు తనిఖీ చేసేందుకు వస్తే అప్పటికప్పుడు రాని వారి పేరుమీదు సెలవుచీటీలు రాసి వచ్చిన అధికారికి అందిస్తారు. ఇలా.....ఎంతో ఐక్యంగా విధులకు దుమ్మా కొడుతు వేతనాలు పొందుతు... తమ యిష్టానుసారంగా అప్పుడు అప్పుడు వచ్చిపోతు కాలం వెల్లదీస్తు ఆసుపత్రి సిబ్బంది తమ ఐకమత్యాన్ని చాటుకుంటున్నారంటే అతిశయోక్తి కాదేమో....ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు ఆరోగ్యకేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుని ప్రత్యేక చికిత్స చేస్తే తప్ప ఈ ఆరోగ్యకేంద్రం రోగులకు సేవలందించనేది వాస్తవం....

**తనిఖీలో బయల్పడ వాస్తవాలు :** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా డిప్యూటీ డిఎంఎచ్‌వో చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన ఆరోగ్యకేంద్రానికి వచ్చిన సమయంలో ఎప్పటిలాగానే ముగ్గురు మాత్రమే ఉన్నారు. డాక్టర్ రాలేదు, మిగిలిన ఆరుగురు సిబ్బంది విధులకు హాజరు కాలేదు. ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది ఒకరు అప్పటికప్పుడు తయారుచేసిన లీవ్ లెటర్ జిల్లా అధికారికి అందించడంతో ఆయన గుర్తించి సీరియస్ అయినట్లు తెలిసింది. విధులకు హాజరు కాని వారందరికి ఫోన్ చేయగా ఎవరికి తోచిన సమాధానం వారు చెప్పటంతో సదరు జిల్లా అధికారి కంగు తిన్నట్లు తెలిసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. విధులకు హాజరుకాని సిబ్బంది పూర్తి వివరాలను ఆయన ఆరా తీసినట్లు తెలిసింది.

# చింతగూడెం వాసికి డాక్టరేట్

**హాలియా, మే 24, ప్రభాతవార్త:**

అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన మీసాల ఉదయ్‌కుమార్ తండ్రి రామచంద్రయ్యకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. 2017లో యూజీసీ నెట్ ద్వారా దేశంలోని ఉత్తమ ర్యాంక్‌తో జూనియర్ రీసెర్చ్‌ఫలోషిప్ (జేఆర్‌ఎఫ్)కు ఎన్నికై పరిశోధనను ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ అచార్య వెలుదండ నిత్యానందంరావు పర్యవేక్షణలో పెద్దింటి అశోక్‌కుమార్ నవలలు సమగ్ర పరిశీలన అంశంపై పరిశోధన చేశారు. తన పరిశోధన గ్రంథాన్ని సమర్పించి డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. డాక్టరేట్‌కు ఎంపికైన ఉదయ్‌కుమార్ 2018లో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ఉపాధ్యాయ ఎంపిక పరీక్షల్లో ఉద్యోగం సాధించి, ప్రస్తుతం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాయ్స్)హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా తెలుగు భాష



ఉపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్నారు. కాగా డాక్టరేట్ సాధించిన ఉదయ్‌కుమార్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉప కులపతి అచార్య రవీందర్, శాతవాహన విశ్వ విద్యాలయం ఉపకులపతి, అచార్య సంకుసాల మల్లేశం, మామ మల్లెల నర్సింగ్‌రావు అశీర్వదించారు. వీరితో పాటుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అచార్య ఎం. గోననాయక్, రిటైర్డ్ ఓయూ ఓఎన్‌డీ క్రిష్టారావు, ఓయూ తెలుగు డీఈపీటీ ప్రొఫెసర్ అచార్య సూర్యదనుంజయ్, ఓయూ కన్నడ డీఈపీటీ ప్రొఫెసర్ లింగప్ప, సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, అరసీవో, ప్రిన్సిపాల్, ఇతరులు అభినందనలు తెలిపారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారం

**గుర్రంపోడ్, మే 24, ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంపోడ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్టి మోర్చా చీఫ్, ఎమ్మెల్సీ ఎలక్షన్స్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కళ్యాణ్ నాయక్ ప్రచారం నిర్వహించారు. గుర్రంపోడ్ మండల పరిధిలో ఉన్న ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రి కరెంట్ ఆఫీస్‌లలో ఉన్న ఉద్యోగులను కలిసి భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని ఓటు వేయాలని కోరారు. అనంతరం మీడియా మిత్రులతో ప్రెస్‌మీట్ నిర్వహించిన కళ్యాణ్ నాయక్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మామిడి



వినోద్ కుమార్, ముసుగు పృధ్వీ, బొంగరాల ప్రశాంత్, లాలుగౌడ్, వినోద్‌రెడ్డి, మదనబోయిన సత్యనారాయణ, రఘు వెంకటాపురం శ్రీను, జగపతి, బొడ్డుపల్లి సత్యనారాయణ, వెంకటేష్, మణి, కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఎన్ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త**




చౌటుప్పల్ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న శానిటేషన్ కార్మికులను, ఇతర సిబ్బందిని అసభ్య పదజాలంతో దూషించి వారి విధులకు ఆటంకం కలిగిస్తున్న ఎఫ్ఎన్ఓ సావిత్రిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్ డిమాండ్ చేశారు. శుక్రవారం సావిత్రిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ సిహెచ్‌సి ముందు ధర్నా నిర్వహించారు. వెంటనే స్పందించిన ఆర్ఎంఓ రాజగోపాల్ ధర్నా స్థలానికి చేరుకుని సావిత్రిని ఆలేరు ఆస్పత్రికి డిప్యూటేషన్‌పై బదిలీ చేసినట్లు ఆర్డర్ కాపీని చూపించడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పిల్లి శంకర్, కార్మికులు ధనమ్మ, భారతమ్మ, కవిత, నాగమణి, రజిని, మహేశ్వరీ, మమత, సత్తమ్మ, నాగమణి, స్వప్న, శంకరమ్మ, శైలజ తదితరులున్నారు.

# ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం బిజెపి ప్రచారం

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త**



పట్టభద్రుల ఎమె ్మల్సీ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 17,18 వార్డుల్లో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కడవేరు పాండు, కంచర్ల వెంకట్‌రెడ్డి, వంగాల రమాకాంత్, బింగి వంశీనాధ్, పస్తం వెంకటేశం, పివాడ ప్రేమ్‌కుమార్, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

# ముగిసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు



హాలియా, మే 24, ప్రభాతవార్తః హాలియా శ్రీస్వయం భూ శ్రీవేంకటేశ్వస్వామి దేవాలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం మహా పూర్ణహుతి, నవకళశ అభిషేకం, చక్రాస్నానం, సాయంత్రం పుష్పయాగం నిర్వహించారు. భక్తులు వేంకటేశ్వరస్వామివారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడకు చెందిన ప్రముఖ న్యావాది యడవల్లి కొండల్‌రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దేవాలయం అభివృద్ధికి రూ. 50 వేల విరాళం అందించారు. కార్యక్రమంలో నామాని సుధాకర్, రావుల వెంకటేశ్వర్లుగౌడ్, భాగ్య, సరస్వతి, చంద్రకళ, కృష్ణావేణి, రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు పాటించవలసిన జాగ్రత్తలు

**మునగాల ప్రభాతవార్త:** విత్తనాల కొనుగోలులో రైతులు పాటించవలసిన జాగ్రత్తలలో భాగంగా గణపవరం తిమ్మరెడ్డి గూడెం గ్రామాల్లో రైతులు మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్‌కే. ముస్తఫా అవగాహన సదస్సు నిర్వహించారు. దానిలో భాగంగా రైతులకు ఈ కింది సూచనలు, సలహాలు ఇవ్వటం జరిగింది. లైసెన్సు కలిగిన విత్తన డీలర్ల వద్దనే కొనుగోలు చేసుకోవాలి. విత్తనాలు ఉన్న సంచులు సరైన పాకింగ్, సీలు, లేబుల్ ధృవీకరణ పత్రంతో ఉన్న వాటినే కొనుగోలు చేయాలి. విత్తన సంచులపై విత్తనరకం, ల్యాబ్ నంబర్, గడువు తేది తదితర



వివరాలు సరిగా ఉన్నాయో లేవో చూసుకొన్న తరువాత మాత్రమే కొనుగోలు చేసుకోవాలి విత్తనాన్ని కొనుగోలు చేసిన తర్వాత డీలర్ నుండి బిల్లుపై(రశీదు) సంతకం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కోటిరెడ్డి, గోవింద రెడ్డి, షంబిరెడ్డి, రామకృష్ణ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఏపూర్ జెడ్పి పాఠశాలలో వంట సామాగ్రి చోరీ

వంటగదిలో తాగిపడేసిన ఖాళీ బీరుసీసాలు

సుమారు రూ. 50వేలు విలువైన వంట సామాగ్రి చోరీ





**చిట్యాల రూరల్, మే24, ప్రభాతవార్త:** చిట్యాల మండల ఏపూర్ గ్రామశివారులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆ పాఠశాలలో పాఠ్య పుస్తకాలను భద్రపరిచేందుకుగాను ప్రధానోపాధ్యాయులు చింత సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చారు. పాఠశాలలోని వంటగదికి వేసిన తాళం పగులగొట్టి ఉండాటాన్ని గమనించి, వెంటనే లోపలికి వెళ్ళి చూడగా ఖాళీ బీరు సీసాలతో దర్శనమిచ్చాయి. అలాగే ఆ వంట గదిలోని సుమారుగా యాభై వేల రూపాయల విలువైన వంట సామాగ్రి కనిపించకపోవడంతో చోరీ జరిగిందని గుర్తించారు. వెంటనే హెచ్ఎం ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లకు సమాచారం అందించగా ఆయన హుటాహుటిన పాఠశాలకు వచ్చి పరిశీలించారు. ఈ ఘటనపై వారు చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేసిన పోలీసులు

**నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త**



అక్రమ ఇసుక రవాణాపై దృష్టి పెట్టిన నార్కట్‌పల్లి పోలీసులు ఆ దిశగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న వారి పై గట్టి నిఘా పెట్టింది. నమ్మదగినటువంటి సమాచారం మేరకు అక్రమంగా అమ్మనబోలు నుండి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక ఎస్సై అంతిరెడ్డి ఆధ్వర్యంలో పోలసులు మాటు వేసి పట్టుకున్నారు. పల్లెపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్నుపట్టుబడి చేసి స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించి.. బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పండి

–అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి

**అనంతగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గోండ్రియాల, లక్కవరం గ్రామంలో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, మండల నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల సీనియర్ నాయకులు డేగ కొండయ్య, గ్రామ కాంగ్రెస్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొరపాటు చేస్తే ప్రమాదంలో పడతారు





-సమస్యలు పరిష్కరించని ప్రభుత్వాన్ని నిలదీస్తాం
-అమలుకు నోచని ప్రభుత్వ హామీలు
-ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి
-పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో బండి సంజయ్

**కోదాడ, ప్రభాతవార్త:**
నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పొరపాటు చేయకుండా బీజేపీ అబ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని, లేనిపక్షంలో మరోసారి నిరుద్యోగులు, పట్టభద్రులు ప్రమాదంలో పడతారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం రాత్రి కోదాడలో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారని, అడుగడుగున ప్రభుత్వాన్ని నిలదీయం ఖాయమన్నారు. ఆరు గ్యారెంటీలు అటకెక్కాయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపు మాటలను, వాగ్దానాలను ప్రజలు గమనిస్తున్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రశ్నించే గొంతుకైనా ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే శాసనమండిలో సమస్యలను లేవనెత్తి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. నిరుద్యోగులు, పట్టభద్రులు మంచి మనసుతో ఆలోచించి పొరపాటు పడకుండా బీజేపి గెలుపుకు సహకరించాలన్నారు. జిల్లా బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మనోహార్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జుట్టు కొండ సత్యనారాయణ, మల్లెబోయిన అంజి యాదవ్, కనగల వెంకటరామయ్య, నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయ్య, వంగవీటి శ్రీనివాసరావు, బండారు కవిత, ఒరంగట కిట్టు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కోదాడ వార్త

## శ్రీబాల ఉగ్రనరసింహాస్వామి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

**కోదాడ, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఎర్రవరం దూళ్లగట్ట శ్రీబాల ఉగ్రనరసింహాస్వామి దేవాలయానికి భక్తులు పోటెత్తారు. శుక్రవారం, వేసవి సెలవులు కావడంతో భక్తులు కుటుంబసభ్యులు అందరితో కలిసి స్వామి వారిని దర్శిచుకునేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా వివిధ ప్రాంతాల నుంచి వేలాదిగా తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ముడుపులు, మొక్కులు చెల్లించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది చల్లటి త్రాగునీటిని అందించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి విజ్ఞప్తి

-సుంకర అజయ్ కుమార్

**మునగాల ప్రభాతవార్త:** నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో నిరుద్యోగుల గొంతుక ఉన్నత విద్యావేత్త ఏనుగుల రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మునగాల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈనెల 27న పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విద్యావేత్త నిరుద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డికి పట్టభద్రులు మీ అమూల్యమైన ఓటును సీరియల్ నెంబర్ మూడులో మొదటి ప్రాధాన్యత ఓటుగా వేసి నిరుద్యోగుల గొంతుగా మండలికి పంపించడానికి పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. పెద్దల సభ అయిన శాసనమండలికి మేధావులు వివిధ రంగాల్లో నిష్టాతులైన వ్యక్తులను మండలికి పంపించి ప్రజలకు అనుకూలమైన చట్టాలు రూపొందించడంలో మేధావులను చట్టసభలకు పంపించాలని విజ్ఞప్తి చేస్తూ ఈ ఎన్నికల్లో బ్లాక్మెయిలర్లు దందాలు నడిపే వాళ్ళు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వాళ్ళు రౌడీషీటర్లు పోటీ చేసి



అక్రమార్గాలలో చట్టసభలకు ప్రవేశించి చట్టసభలను మలినం చేయటానికి తీన్మార్ మల్లన్న లాంటి బ్లాక్ మెయిలర్ ఈ ఎన్నికల్లో ముందుకు వస్తున్నారు కావున విద్యావంతులైన ఓటర్లు ఆలోచించి మండలికి విద్యావంతుడైన రాకేష్ రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తొగర్ రమేష్, కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, ఆకు పాముల సింగల్ విండో ఛైర్మన్ రామిరెడ్డి, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు ఉడుం కృష్ణ, మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, మండల అధికార ప్రతినిధి ఎల్పీ రామయ్య, ముకుందాపురం ఎంపీటీసీ రామకృష్ణ, దొంగరి శ్రీనివాస రావు, సీనియర్ నాయకులు కాసర్ల రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

**నడిగూడెం,మే24,ప్రభాతవార్త :**



నల్గొండ, ఖమ్మం, వరంగల్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రశ్నించే గొంతు కను గెలిపించాలని కోరారు. ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తీన్మార్ మల్లన్న గెలుపుతోనే సమస్య లు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు గోపాలదాస్ గోవిందు, ప్రసాదరావు, సత్యనారాయణ, వీం బాబు, మంగయ్య, రాజు, పిచ్చయ్య, వెంకన్న, ఉప్పలయ్య, పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం

**నడిగూడెం,మే24,ప్రభాతవార్త :**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం తెలుగు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు ఇంటర్‌మీడియట్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్షలు నిర్వహించినట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం వద్ద 144వ సెక్షన్ విధించారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా పరీక్షలు జరిగినట్లు తెలిపారు.

## సబ్సీడీపై విత్తనాలు ఇవ్వాలి

**నడిగూడెం,మే24,ప్రభాతవార్త :**
వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో సబ్సీడీపై రైతులకు వరి విత్తనాలను అందుబాటులో ఉంచాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. వరితో పాటు పత్తి, కంది, పెసర, వేరుశనగ, తదితర పంటల సాగుకు సబ్సీడీపై విత్తనాలను అందజేయాలని కోరారు. ప్రభుత్వం సన్నధాన్యానికి బోనస్ ఇస్తామని ప్రకటించిన నేపథ్యం లో విత్తనాలను సబ్సీడీపై ఇవ్వాలన్నారు. భూసార పరీక్షలు కూడా జరి పించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచాలని కోరారు.

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం

**అనంతగిరి ప్రభాతవార్త:**



మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర బాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం రేసులో ఉన్నానని చెప్పడానికి మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపించారని అర్ధంలేని ఆరోపణలు చేయడం, నిజాయితీగల మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపై నిందలు వేయడం తగదన్నారు. దేశ సేవ చేసిన వ్యక్తిపై ఎటువంటి చిల్లర ఆరోపణలు మానుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిపై కావాలని పనిగట్టుకుని బీజేపీ పార్టీ వారు విమర్శలు చేస్తున్నారని, ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోని బహిరంగ క్షమాపణ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి చెప్పాలని డిమాండ్ చేశారు.

## రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

**నడిగూడెం,మే24,ప్రభాతవార్త :**
జిల్లాలో పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13 వరకు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రంలో 254 మంది విద్యార్థులు, సూర్యాపేటలోని ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 217 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించనున్నట్లు తెలిపారు. ఛీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌ల నియామకం, పూర్తి అయింది. సెల్‌ఫోన్‌లను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపులో యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలి

– యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి

*నల్లగొండ అర్బన్, మే 24, ప్రభాతవార్త :*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని స్పోర్ట్స్ అథానిటీ రాష్ట్ర చైర్మన్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్నను గెలిపించలని కోరుతూ శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అధ్యక్షతన యువజన కాంగ్రెస్ కార్యకర్తల సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివసేన రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువజన కాంగ్రెస్‌లో కష్టపడి పనిచేసిన వారికి నామినేటెడ్ పోస్టులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికలలో కష్టపడి పని చేసే కార్యకర్తల జాబితా తన వద్ద ఉందని పేర్కొన్నారు. త్వరలోనే యువజన కాంగ్రెస్‌ను మండల స్థాయి న ఉంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రక్షాళన చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు వెళ్లి తీన్మార్ మల్లన్నకు మొదటి



ప్రాధాన్య ఓటు వెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన జిల్లా అధ్యక్షుడు గౌని రాజా రమేష్, ఎండి గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు జయంత్ రెడ్డి, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు జహంగీర్ బాబా, సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు ఆజర్, దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు హరికృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు జలందర్ రెడ్డి, నల్లగొండ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కొప్పు నవీన్ గౌడ్, కనగల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కుసుకుంట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొకరికి గాయాలు

*కొండమల్లేపల్లి, మే 24 ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొకరికి గాయాలు అయిన సంఘటన కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపి వివరాల ప్రకారం పెరిక శ్రీను(27) వృత్తి తాపీ మేస్త్రీ ఉట్లపల్లి గ్రామం పెద్దవూర మండలం అను అతను తాపీ మేస్త్రీగా పనిచేస్తూ ఉంటాడు. శుక్రవారం పెరిక శ్రీను, అదే గ్రామానికి చెందిన చిలువల కనకయ్య అను ఇద్దరూ కలిసి శ్రీను బైకుపై దేవరకొండకు పని మీద వెళ్లి పని అనంతరం తిరిగి గ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలో అదే రోజు మధ్యాహ్నం చిన్నఅడిశర్లపల్లి గ్రామ శివారులోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు దగ్గర తమ గ్రామానికి వెళ్లుటకు రోడ్డు దాటుతుండగా సాగర్ వైపు వెళ్లుతున్న మరొక బైక్ నడుపుతూ అతివేగంగా అజాగ్రత్తగా నడపడటంతో శ్రీను బైకును ఢీకొట్టగా శ్రీను తలకు, ఇతర భాగాలకు తీవ్రంగా గాయాలు కావడంతో అక 2డికక్కడే చనిపోయాడు. వెనుక కూర్చున్న కనకయ్య కాలు విరిగి గాయలు ఆయ్యాయి. ఇట్టి ఘటనపై మృతుడి భార్య పెరిక అశ్విని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో సత్తా చాటిన కుర్మేడు విద్యార్థులు

*చింతపల్లి,24మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) ఫలితాలలో తమ సత్తాచాటారు. ఈ మేరకు ఫలితాలు బుధవారం ఫలితాలు వెలువడగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ పాఠశాలల కీర్తిని ఇనుమడింపజేశారు. ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జాతీయ ఉపకార వేతన పరీక్షలైన ఎన్ఎంఎంఎస్ లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పిల్లలు పాఠశాల ఆశించిన ఫలితాలు సాధించడం అరుదనే చెప్పాలి. అయితే ఈ సంవత్సరం కుర్మేడు పాఠశాల విద్యార్థులు విజయ దుంధుభి మోగించారు.జెడ్పీహెచ్ఎస్ నుండి 6గురు విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జి.చరణ్, వి.మణితేజ, ఎన్.గౌతమ్, టి.చందన, ఆర్.సిందుజ, ఐ.గీత, ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇటువంటి అద్భుత ఫలితాలు రావడం వెనుక ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయుల విశేష కృషి ఉందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానిఇక ప్రత్యేక తరగతులను నిర్వహించామన్నారు. అలాగే మోడల్ పరీక్షలు నిర్వహించి ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు సన్నద్ధం చేశామన్నారు. ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ,కృషి చేసిన ఉపాధ్యాయులకు ఎంఈవో గురువారావు అభినందనలు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షరాలుగా షేక్ సైదాబీ



**గరిడేపల్లి,మే 24 ప్రభాతవార్త** గరిడేపల్లి మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం అధ్యక్షరాలుగా అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ సైదాబీరంజాన్ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు సంఘం ప్రకటించింది. సంఘం ఉపాధ్యక్షులుగా గోపినాథ్, స్వామిదాస్, కార్యదర్శిగా సతీష్‌బాబు, సహాయ కార్యదర్శిగా పున్నం, కోశాధికారిగా ధనలక్ష్మి ఎన్నికైనట్లు సంఘం సభ్యులు తెలిపారు.

## అందుబాటులో సబ్సిడి విత్తనాలు

*చింతపల్లి,24మే,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలంలోని రైతులకు 2024 వానాకాలం పంటల సాగుకు అవసరమైన పచ్చి రొట్ట ఎరువులను విత్తనాలు సబ్సిడీపై అందించేందకు అందుబాటులో ఉన్నాయని ఏవో శ్రావణి కుమారి తెలిపారు. జీలుగ విత్తనాలు వేసే రైతులు పూత దశలో పొలంలో కలియ దున్నాలని, ఇది ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువుతో సమానం అన్నారు. జీలుగ ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయని, వరి సాగు చేసే రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహకార సమితి కార్యాలయంలో ఏడిఏ శ్రీలక్ష్మి శుక్రవారం రైతులకు అందజేసి మాట్లాడుతూ జీలుగ విత్తనాలు 30 కెజిల బస్తాకు రూ.2790 ఉండగా, ప్రభుత్వం 1674 రూపాయల సబ్సిడీ ఇచ్చి1116 రూపాయలకు , జనుము విత్తనాలు 40 కెజిల బస్తాకు రూ.3630 రూపాయలు ఉండగా, 2172 రూపాయల సబ్సిడీ ఇచ్చి 1448 రూపాయలకు రైతులకు అందజేస్తుందన్నారు. విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డు జీరాక్స్‌తో చింతపల్లి పిఏసిఎస్ కార్యాలయం, గ్రామంలోని రైతు వేదికల్లోని ఏఈవోలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దూదిపాల శ్రీధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన్న డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్

**కొండమల్లేపల్లి, మే 24 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ప్రజా సేవకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి ఆఫీసులో మర్యాద పూర వ్వకంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ కలిసి పలు విషయాలపై చర్చించి మండల కేంద్రంలోని వివిధ గ్రామాలల్లో అనేక రకములైన సేవా కార్యక్రమాలు సొంత నిధులతో విద్య వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం, కూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వడం రోడ్లు గాని మారుమూల ప్రాంతాలకు రోడ్డు లేనటు వంటి గిరిజన ప్రాంతాలకు మంచినీటి సరఫరాల అనేక రకాలైన సేవా కార్యక్రమాలు ముందుండి పేద ప్రజలకు సేవ చేస్తూ మా దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం అని కొనియాడారు. దేవరకొండ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాల చరిత్రలో ఎవరు కూడా తమ సొంత నిధులతో ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు చేయలేదన్నారు. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి ప్రెస్ వెలే ్వర్ అసోసియేషన్ మండలాధ్యక్షులు ఏరుకొండ రాము, పులిజాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టభద్రుల బీజెపి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జన ప్రేమేందర్ రెడ్డి నీ గెలిపించండి

– గిరిజిన రాష్ట్ర బీజెపి అధ్యక్షులు కళ్యాణ్ నాయక్

*నాగార్జునసాగర్, మే 24, ప్రభాతవార్త :*

వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లాల నుంచి బీజేపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇంచార్జ్ కళ్యాణ్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన బీజెపి శ్రేణులతో కలిసి టౌన్ అధ్యక్షులు గణేష్ తంగరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మట్లాడుతూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఇది మోడీ సుపరిపాలనకు నిదర్శనమని ప్రధాని మోడీ దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా పెంచారని ఆయన అన్నారు. అదేవిధంగా మోడీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం చూపుతున్నారన్నారు. అందుకే ఎక్కడకు వెళ్లినా బీజేపీకి అనూహ్య ఆదరణ వస్తోందన్నారు. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది మోరిలో వేసినట్లేనని అలా ఓటు వృదా కాకుండా ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కమలం గుర్తుకు మొదటి ప్రాధానయత ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చలమల వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్షులు గణేష్ రంగరాజు జిల్లా, ఉపాధ్యక్షుడు కొమ్ము రామదాసు ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు కంచర్ల రామారావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్రబోయిన రాజు బీజేపి మహిళా అధ్యక్షురాలు వామనగిరి జయమ్మ, మండల ఎస్సీ మోక్ష ఉపాధ్యక్షురాలు కిన్నెర రమణమ్మ భూత్ అధ్యక్షులు శుభ తంగరాజు పాల్గొన్నారు.



## గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి గెలుపుకై బిజెపి నాయకుల ప్రచారం

**చండూరు,24మే,ప్రభాతవార్త:**

నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం చండూరు మున్సిపాలిటీ పరిధిలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి నాయకులతో కలిసి మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాలలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో పట్టభద్రులను ఓటు అభ్యర్థించారు. మొదటి ప్రాధాన్యత ఓటు ప్రేమేందర్‌రెడ్డికి వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ,ఓబిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం, పట్టణ ,మండల అధ్యక్షులు పందుల సత్యం గౌడ్, ముదిగొండ ఆంజ



నేయులు, అసెంబ్లీ ప్రభావరి వనం మదనమోహన్, రవిరాల శ్రీను, తడకమళ్ల శ్రీధర్,భూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, సోమ శంకర్,మాదగోని స్వామి, కటకం చిన్న, మంచుకొండ సాగర్,చిలువేరు దుర్గయ్య, కర్నాటి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ చండూరు ఎంపిపి ఎన్నిక

**చండూరు,24మే,ప్రభాతవార్త:**

చండూరు మండల నూతన ఎంపిపి ఎన్నిక కోసం శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సమావేశంలో కోరం లేకపోవడంతో శనివారానికి వాయిదా వేస్తున్నట్లు ఆర్డివో సుబ్రమణ్యం తెలిపారు.మండలంలో మొత్తం 11 ఎంపిటిసి స్థానాలకుగాను బిఆర్ఎస్‌కు 7గురు, కాంగ్రెస్‌కు ముగ్గురు సభ్యుల చొప్పున ఉండగా, పుల్లెంల ఎంపిటిసి స్థానం ఖాళీగా ఉన్నది.కాగా నేటి సమావేశానికి బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎంపిటిసిలు వైస్ ఎంపిపి అవ్వారు గీత శ్రీనివాస్, కావలి మంగమ్మ, గోరిగె సత్తయ్య,తిప్పర్తి లక్ష్మమ్మ, చెరుపల్లి భాస్కర్ మాత్రమే హాజరయ్యారు. ఈ సమావేశానికి మాజి ఎంపిపి పల్లె



కళ్యాణి రవికుమార్‌తో పాటు ఎంపిపి పదవికోసం ప్రయత్నిస్తున్న పెండోట వెంటమ్మ కూడా హాజరు కాకపోవడంతో ఎంపిపి ఎన్నిక ఆసక్తికరంగా మారింది.కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎంపిటిసిల మద్దతు ఎవరికి ఇస్తారనే విషయం చర్చనీయాంశంగా మారింది.




## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం**

**చండూరురూరల్,24మే,ప్రభాతవార్త:**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. బిఆర్ఎస్ , బిజెవిలను పట్టభద్రులైన ఓటర్లు నమ్మే స్థితిలో లేరని తెలిపారు. సమస్యల కోసం ప్రశ్నించే గొంతుకగా తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.అధికారంలో 10 సంవత్సరాలు కొనసాగిన బిఆర్ఎస్, బిజెపి నిరుద్యోగులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం పని చేయలేదని తెలిపారు.పట్టభద్రులైన ఓటర్లు మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపిస్తారని తెలిపారు.అదేవిదంగా భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడినడ లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖయమని అన్నారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏవో శ్రీనివాస్‌గౌడ్

**మునుగోడు,24మే,ప్రభాతవార్త:**




మండలంలోని విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సూదగాని శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎమ్మార్పి రేటుకే విత్తన ప్యాకెట్‌లను రైతులకు అమ్మాలని,కంపెనీ ఇన్వాయిస్‌లు,బిల్లులను ఎప్పటికప్పుడు సరి చూసుకోవాలని ,ప్రతి రైతు బిల్లుపై సంతకం తీసుకుని అట్టి బిల్లును రైతుకు ఇవ్వాలని ఆయన డీలర్లను ఆదేశించారు.ఈ అంశాలపై ప్రతి డీలర్ షాపు వద్ద బ్యానర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులు పత్తి విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ,అందులో భాగంగా శుక్రవారం కల్వలపల్లి, ఉకొండి,రతుపల్లి, చొల్లేడు, చీకటిమామిడి ,కల్వకుంట్ల గ్రామాలలో రైతులకు పలు సూచనలు చేయడం జరిగిందని తెలిపారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

**మునుగోడు,24మే,ప్రభాతవార్త:**



పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య,నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బిజెపి రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్‌రెడ్డి, మాదగోని నరేందర్‌గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు నాగరాజు గౌడ్, నీరుడు రాజారామ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చొల్లేటి బ్రహ్మచారి, బొల్గూరి కృష్ణ,వెంకట్‌రెడ్డి, దళితమోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య,పోలే వెంకటేశ్వర్లు ,పందుల నరేష్, ఈద రాము, పెరుమాండ్ల రాము, తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**మర్రిగూడ,24మే,ప్రభాతవార్త:**



ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను గ్రాడ్యుయేట్‌లందరూ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని మర్రిగూడ వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య కోరారు.శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో భారీ మెజార్టీ ఇవ్వాలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యులు శీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిత్య సహాయ మాత పండుగ

**...బొల్లం వెంకన్న యాదవ్‌ను సన్మానించిన గ్రామస్తులు**

**మునుగోడు,24మే,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో నిత్య సహాయ మాత పండుగ ఘనంగా జరుపుకున్నారు. గత 27 సంవత్సరాలుగా మే 24న జరుపుకునే ఈ పండుకు నల్లగొండ మేత్రాసనం పీతధిపతులు ధమన్‌కుమార్ ముఖ్య అతిథిగగా హాజరై గ్రామ అభివృద్ధి సంఘం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.భక్తులకు సందేశాన్ని వివరించారు.మొదటిసారిగా విచ్చేసిన ధమన్‌కుమార్‌ను గ్రామ విచారణ గురువు ధనరాజ్‌రెడ్డి, సంఘస్తులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా ఆహ్వానించారు.ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఎడ్ల బండిపై వాయిద్యాలు,కోలాటాలు,నృత్యాలతో దేవాలయానికి చేరుకున్నారు సాయంకాలం వేళ గ్రామ పుర వీధుల్లో నిత్య సహాయమాత విగ్రహాన్ని ఊరేగించారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధికోసం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొల్లం వెంకన్న యాదవ్ లక్ష రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారిని గురువులు, సంఘస్తులు శాలువాలతో సన్మానించారు.పూజ అనంతరం విందు భోజనాన్ని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత ఏర్పాటు చేశారు. దాతలకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్నేని ప్రభాకర్, ఇటుకులపాటి మధు, కొంక రాజా భాస్కర్, మక్కెన సాగర్, కూరపాటి సాగర్, కోయ జ్యాకీమ్, మార్నేని సుధాకర్, తంబి జోసెఫ్,విజయ్,లూర్థు రాజు, రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో విజయ్‌కుమార్

**చింతపల్లి,24మే,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల ఆదర్శ పాఠశాల ఆవరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ విజయకుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని అన్నారు. చింతపల్లి మండలంలో ఓటర్లు 1029 మంది పురుషులు, 457 మంది మహిళలు మొత్తం 1486 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని , వీరంతా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేసి తమతమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ బి.యాదయ్యతో పాటు పలువురు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.



# ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

చిట్యాల రూరల్, మే24, ప్రభాతవార్త: ఈనెల 27న జరిగే నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో నిరుద్యోగులు, ఉద్యోగులు బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి అందె బాబయ్య విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వారికి కరపత్రాలను పంపిణీ చేసి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నిజాయతీతో కూడిన పాలన అందించేందుకు గాను పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో ఇప్పటికే తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందన్నారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మైల్ల నరసింహ,



మండల అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహా గౌడ్, ఉపాధ్యక్షుడు పీక వెంకన్న, బూత్ అధ్యక్షుడు ఉయ్యాల లింగస్వామి గౌడ్, ఈదుల పవన్, చింతకాయల రాములు నాయకులు సాగర్ల వెంకన్న, నరేందర్ చారి, అశోక్, వరికుప్పల నర్సింహ, ఊడుగు శ్యామ్, కోశి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కేతేపల్లి, మే 24, ప్రభాతవార్త:



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మద్దతుగా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో పట్టభద్రులను కలిసి రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో క్రమ సంఖ్య 1పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వారి పక్షాన కొట్లాడే గొంతుక అండగా నిలబడాలని అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గద్దం వేణుగోపాల్‌రెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు పగిల్ల దామోదర్, తర్నోజు నర్సింహా చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న మేడి హరికృష్ణ

చిట్యాల రూరల్, మే24, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ గత కొన్నేళ్ళుగా చేస్తున్న సామాజిక విశిష్ట సేవలకుగాను మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ ఆయనను ఉత్తమ సేవా పురస్కారం 2024కు ఎంపిక చేసింది. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో శుక్రవారం మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ పంచమ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆసంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ మేరకు రెవిన్యూ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సందీప్ బాగా, వరల్డ్ రికార్డ్ బ్లడ్ డోనర్ డా. సంపత్ కుమార్, టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్‌బాబు, కురుమేటి నవీన్‌లు హరికృష్ణకు శాలువా కప్పి, పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవార్డుతో తనపై మరింత సామాజిక బాధ్యత పెరిగిందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## బండి సంజయ్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలి

చిట్యాల, మే24, ప్రభాతవార్త:



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ నల్లగొండ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపునిచ్చారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న ఉప ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతుగా శనివారం ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొంటారని బిజెపి పార్టీ కార్యకర్తలు, పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంజయ్‌దాస్ గౌడ్ కోరారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలు

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో 6వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవ మహోత్సవాలను ఈ నెల 26న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం ఉదయం గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, నిత్యపూజ, శ్రీగోవిందమాంబ సహిత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారికి పంచామృతాభిషేకము, అర్చన, అలంకరణ, మంత్ర పుష్పం, మంగళహారతి, గణపతి నవగ్రహ,వాస్తు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి యజ్ఞము, 11 గంటలకు శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవములు జరుపబడునని ఆలయ కమి సభ్యులు తెలిపారు.కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పూజాది కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలి

చిట్యాల రూరల్, మే24, ప్రభాతవార్త:



నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఉద్యోగులు, నిరుద్యోగ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెవైఎం చిట్యాల మండల అధ్యక్షుడు చెన్నోజు సాయికిరణ్ చారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత సమస్యలపై బిజెపి నిరంతరం పోరాటం చేస్తూ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరిట అధికారంలోకి వచ్చిందని, ఆ హామీలను తుంగలోతొక్కి నేడు ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. శాసనమండలిలో నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన గళం వినిపించి, సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు అవకాశం ఇవ్వాలని పట్టభద్రులను విజ్ఞప్తి చేశారు.

## మండల అభివృద్ధికి కృషి చేస్తా

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మండల మరియు నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నార్కట్‌పల్లి మాజీ జడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని మండల అభివృద్ధికి, పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తికి సహకరించాలని కోరగా అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే అన్ని పెండింగ్ పనులను పూర్తి చేయిస్తానని అన్నట్లు తెలిపారు.

## నర్సిరెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త



మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన కొంతం నర్సి రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందారు.శుక్రవారం ఆయన అంతిమ యాత్రలో పాల్గొని మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని ధైర్యాన్ని కల్పించారు.ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పి ంచారు.

## యువత విజ్ఞతతో ఓటుహక్కును వినియోగించుకోవాలి

ప్రశ్నించే గొంతుకకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వండి

నార్కట్‌పల్లి, మే 24 ప్రభాతవార్త



పట్టభద్రులైన విద్యావంతులు యువతీ యువకులు విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకుని తెలంగాణకు ప్రాతినిధ్యం వహించి మన సమస్యలను పెద్దల సభలో వినిపించే గొంతుకను ఎన్నుకోవాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.శుక్రవారం నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నకిరేకల్‌కు విచ్చేసిన ఆయనకు ఘన స్వాగతం పలికి ఆహ్వానించిన చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్‌ను ఆయన ఆత్మీయంగా పలకరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.తనను ఆత్మీయంగా పలకరించిన కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు మనోజ్, విద్యావంతుల ఓటు ఎప్పటికీ బిఆర్ఎస్‌కేనని అన్నారు.

# ప్రాణాలు పోతున్నా స్పందించరా..

- చెరువు మట్టి తోలకాలపై స్పందన లేని అధికారులు
- యథేచ్ఛగా చెరువు మట్టి వ్యాపారం
- మట్టి ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి
- ట్రాక్టర్ల వేగానికి పరిమితి లేని వైనం

హుజూర్‌నగర్‌టౌన్/ హుజూర్‌నగర్‌రూరల్ మే 24 ప్రభాతవార్త

**హుజూర్‌నగర్ నియోజకవర్గంలో చెరువు మట్టి దందాను అడ్డుకోవడంలో సంబంధిత అధికారులు వైఫల్యం కారణంగా మట్టిదందా జోరుగా కొనసాగుతుంది. నియో జక వర్గంలోని అన్ని చెరువుల నుంచి మట్టిని యథేచ్చగా తరలిస్తూ కొంత మంది దళారులు అమ్ముకుంటున్న సంబంధిత అధికారులకు చీమకుట్టినట్లయినా లేకుండా పోయింది. దీంతో పగలు, రేయి తేడా లేకుండా అక్రమంగా ఈ చెరువుల నుంచి మట్టిని తరలించే వారు కొందరైతే మరికొందరు చెరువులను తవ్వుకుంటూ సొంత పొలాలుగా మార్చుకుంటున్న నీటిపారుదలశాఖ, రెవిన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో శుక్రవారం ఇలా మట్టి తోలుతున్న ఒక ట్రాక్టర్ డ్రైవర్ ఆ ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందిన సంఘటనకు కారణమైంది. అధికారులకు ఈ విషయంలో వార్త దినపత్రికలో ఈ నెల 17న నియోజకవర్గంలో మట్టి దందా ..**


.పేరుతో కథనం ప్రచురించి హెచ్చరించినా అధికారులు సరిగా స్పందించకపోవడంతో ఈ మట్టి దందా నిరంతరం కొనసాగి ఒక నిండు ప్రాణం గాలిలో కలిసి పో వడానికి వారి నిర్లక్ష్యం కారణమైంది. గత నెల రోజులనుంచి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఈ మట్టి దందా జోరుగా సాగుతున్నా సంబంధిత అధికారులు పట్టి ంచుకోవడం లేదని విమర్శలు ఊపందుకుంటున్నాయి. ముఖ్యంగా ఇరిగేషన్ అధికారులు మట్టి వ్యాపారుల వద్ద నుంచి ముడుపులు తీసుకొని చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల, హుజూర్‌నగర్ పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లుగా చెరువులను తవ్వుతూ వాటిని కబ్జా చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయా నికి ఉపయోగపడే చెరువులనీ త్వరలోనే మాయమయ్యే పరిస్తితి కనపడుతుంది. ఇప్పటికే నియోజకవర్గంలోని అనేక చెరువుల భూమి వందలాది ఎకరాలు కొంత మంది కబ్జా కోరల్లో ఉండగా, తాజాగా



తిరిగి కొంతమంది ఆయా చెరువుల సమీపంలో ఉండి చెరువు భూములను గతంలో ఆక్రమించుకొని సేద్యం చేస్తూ మరిం తగా ఈ చెరువు భూములను ఆక్రమించి వ్యవసాయం చేసుకుంటూ ఒకవైపు రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీ వంటి పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారు. ఈ కబ్జాదారుల వెనుక, మట్టి దందాల వెనుక కొంత మంది రాజకీయ నేతల హస్తం ఉందని ఆరోపణలు బాగా ఉనా న్నయి. తిలాపాపం తలా పిడికెడు అన్నచందం గా అధికారులు, రాజకీయ నేతలు కలిసి ఈ అక్రమ మట్టి వ్యాపారం చేసుకుంటూ ఒకప్పుడు గ్రామాలలో వ్యవసాయానికి, తాగునీటికి ఆధారమైన చెరువులను క్ర మ క్రమంగా కనుమరుగయ్యేలా చేస్తు చివరకు చెరువులను కనిపించకుండా చేసే పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా హుజూర్‌నగర్ పట్టణంలో ముత్తిరేణికుంట, పోతిరేణికుంట, బట్టువారికుంట, ఊరచెరువు, తుమ్మరికుంట చెరువుతోపాటు మండలంలోని బూరుగడ్డలోని నల్లకుంట చెరువు, గోపాలపురంలోని మోదుగులకుంట, అల్లసింగరికుంట చెరువులలో మట్టి తోలకాలు నిబంధనలకు విరుద్దంగా చేస్తూ అ క్రమార్కులు లక్షలు ఆర్జిస్తున్న పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అదేవిధ ంగా మండలంలోని లక్కారం, సీతారాంపురం, వేపలసింగారం, శ్రీనివాసపురం, అమరవరం, అంజలీపురంలలో ఉన్న చెరువులలో మట్టి తోలుకొని అమ్ముకుంటు చెరువులను కబ్జా లు చేస్తున్నా సంబందిత శాఖల అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఏమిటని పలు పార్టీల రైతు సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా ఈ మట్టిని తోలే ట్రాక్టర్లు చాలా వాటికి సరైన అనుమతిపత్రాలైన ఆర్‌సి బుక్‌తోపాటు సంబంధిత డ్రైవర్లకు లైసెన్స్‌లు కూడా లేవనే ఆరోపణలు వినవస్తునా న్నయి. ఈ విషయంలో రవాణాశాఖ అధికారులు దృష్టి పెడితే పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసే అవకాశం ఉంటుంది. అదేవిధంగా ఏదైనా ప్రమాదం జరిగినా సందర్భంలో ట్రాక్టర్ల యాక్సిడెంట్‌ల వల్ల వ్యక్తులు చనిపోతే ప్రమాద బీమా వంటివి రాని పరిస్థితి ఉంది. దీంతో చాలా కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఉంది. అధికారులు ఇప్పటికైనా ఈ విషయంలో స్పందించి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కో రుతున్నారు.







## తీన్మార్ మల్లన్నను గెలిపించాలి : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



బీబీనగర్, మే 24 ప్రభాతవార్త : నల్ల గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మల్లన్నకు భారీ మెజార్టీ కూడగట్టాలన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసింది ఏమి లేదన్నారు. వారిని ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దితో ముందుకు సాగుతుందన్నారు. మల్లన్న గెలుపు నిరుద్యోగుల భవిష్యత్తుకు ఎంతో అవసరం అన్నారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలన్నారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో, సోమవారం నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, గోళి పింగల్‌రెడ్డి, పొట్లోళ్ల శ్యామ్‌గౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ గౌడ్, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, పంజాల పెంటయ్య, టంటం లక్ష్మయ్య, సందిగారి బస్వయ్య, బండారి ఆగమయ్య, పంజాల వెంకటేశం, దండెం ప్రభాకర్, నాంగోని మహేష్, ఆలేటి రామ్ కొండల్, కిషోర్‌రెడ్డి, వాసం దేవేందర్‌రెడ్డి, రఘునందన్‌గౌడ్, పంజాల శ్రీకాంత్, మోహిన్, దూడల మధు, శ్రీనివాస్‌గౌడ్, ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులున్నారు.

### నెలాకరులోపు ధాన్యం కొనుగోళ్లు పూర్తి: ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని, ఈ నెల చివరి వరకు వంద శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి అవుతాయని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఎన్నికల విధుల్లో అధికారులు ఉండటంతో ఒత్తిడి వల్ల, ఎన్నికల నిబంధనలతో ధాన్యం కొనుగోళ్లు కొంత ఆలస్యం అయినప్పటికినీ ఈ నెలాకరు నాటికి పూర్తి చేస్తామన్నారు. ధాన్యం టెండర్ పొందిన వారు తరలించడంలో ఇబ్బందులు ఎదురైనా గత ఏడాదిలో జూన్, జులై నాటికి కొనసాగిన కొనుగోళ్లు ఈ సారి ముందుగానే పూర్తి అవుతున్నాయన్నారు. రైతులు అధైర్య పడవద్దని, పూర్తి స్థాయిలో ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఏనాడు రైతుల సమస్యలను పట్టించుకోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ వలకబోస్తున్నాడని ఎద్దేవ చేశారు.



# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలు

- విద్యార్థులు లేక మూతపడుతున్న ప్రభుత్వ పాఠశాలలు
- గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
- గందరగోళానికి గురవుతున్న గ్రామీణ పేద ప్రజానీకం
- మూతపడ్డ పాఠశాలలు ఇప్పట్లో తెరుచుకునేనా ?

**భువనగిరి, ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మెరుగైన మౌళిక సదుపాయాలకు పెద్ద పీట వేయాలని ప్రభుత్వం అధికార యంత్రాంగా నికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం కనిపిస్తుంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో రోజు రోజుకు ప్రైవేటు పాఠశాలలు పెరిగిపోతుంటే అదే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో ఇప్పటికే 11 పాఠశాలలు మూతపడ్డాయి. ప్రభుత్వం ప్రతి యేటా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌళిక సదుపాయాల కల్పనతో పాటు పక్కా భవనాల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా.. నేడు విద్యార్థులు తాళాలు పడుతుండడంతో అవి నిరూపయోగంగా అనేక గ్రామాలు దర్శనమిస్తు న్నాయి. మరో 17 రోజుల్లో విద్యాసంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభోధన జరిగేందుకు ఏర్పాట్లు చేయాల్సిన అధికార యంత్రాంగం నిధులు మంజూరు చేస్తుందే తప్ప క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడం లేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.**









జిల్లాలో 712 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇప్పటికే ఇందులో 11 పాఠశాలలు మూతపడగా అనేక పాఠశాలలో 10 నుంచి 20 మంది విద్యార్థుల లోపు ఉన్న పాఠశాలలు ఉన్నాయి. ఇదిలా ఉండగా లక్షలు రూపాయలు వెచ్చించి గ్రామీణ నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యాభోధన అందించాలనే మహోన్నత లక్ష్యంతో బడిబాట, చదువుల తల్లి పండుగ తదితర కార్యక్రమాలు ఆర్భాటంగా నిర్వహిస్తున్నారే తప్ప ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాభోధన అందుతుందన్న భరోసా విద్యార్థుల తల్లిదండ్రులకు సరైన అవగాహన కల్పించకపోతుండడంతో అప్పు, సప్పు చేసి అయినా ప్రైవేటు పాఠశాలల వైపు తమ పిల్లలను పంపించే వాతావరణం గ్రామీణ ప్రాంతాల్లో కొట్టొచినట్లు కనిపిస్తుంది. ఇప్పటికే ప్రైవేటు పాఠశాలల నిర్వహకులు ఎన్నికల ప్రచారాన్ని తలపించే తరహాలో కార్పొరేట్ స్థాయి పాఠశాలలో విద్యాభోధన తమ తమ పాఠశాలల్లో చేస్తున్నామని, అందుకు ఆదర్శనీయమైన బ్రోచర్‌లతో విద్యార్థులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. బొమ్మలరామారం మండలంలోని యావాపూర్ తండా గ్రామంలో ప్రాథమిక పాఠశాల మూతపడింది. గుండాల మండలం బుజ్జబావి గ్రామంలో గత మూడేండ్ల క్రితమే విద్యార్థులు లేకపోవడంతో పాఠశాలకు తాళం వేయాల్సిన దుస్థితి నెలకొంది. అక్కడ పనిచేసే ఉపాధ్యాయుడి ఇతర పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపి సేవలు వినియోగించుకున్నారు. మోటకొండూర్ మండలంలోని నాంచార్‌పేట గ్రామంలో పీఎస్ పాఠశాల గత 8 యేండ్ల క్రితమే మూతపడింది. గత రెండేండ్ల క్రితం ఇదే మండలంలోని చంద్రపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల మూతపడింది. గిరిబోయినగూడెం ప్రాథమిక పాఠశాల సైతం మూడేండ్ల క్రితమే విద్యార్థులు లేక మూతపడింది. కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనాలు సైతం నిరూపయోగంగా మారినా ఈ మండలంలో విద్యార్థుల







తల్లిదండ్రులను ప్రోత్సహించి ప్రభుత్వ పాఠశాలలను తిరిగి చేర్పించే ప్రయత్నాలే చేయలేని వాతావరణం కనిపిస్తుంది. అడ్డగూడూరు మండలంలో గట్టుసింగారం ఉన్నత పాఠశాల, వెల్దేవి గ్రామంలో ప్రాథమిక పాఠశాల గత కొన్నేండ్ల క్రితమే మూత పడ్డాయి. మోత్కూరు మండలంలో కొండాపురం, జామచెట్లబావి, రాగిబావి, రాజన్నగూడెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులు లేక మూతపడడంతో సదరు పాఠశాల భవనాలు నిరూపయోగంగా మారాయి.

వాస్తవంగా ఉమ్మడి జిల్లాలో 3213 పాఠశాలలు ఉండగా అందులో 2.12లక్షల విద్యార్థులు విద్యాభోధన జరుగుతున్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా క్షేత్రస్థాయిలో మాత్రం 10 నుంచి 30 మంది విద్యార్థులలోపు ఉన్న పాఠశాలలో రాబోయే విద్యాసంవత్సరంలో సదరు పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం మరింత తగ్గిపోయే ప్రమాదం కనిపిస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం మేల్కొని ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మెరుగైన విద్యాభోధన జరుగుతుందనే నమ్మకాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించేలా విస్తృతస్థాయిలో అవగాహన సమావేశాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందులో భాగంగా ప్రైవేటు పాఠశాలలో ఆకర్షణీయమైన బ్రోచర్‌ల ద్వారా నిర్వహిస్తున్న ప్రచారంకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోధన చేసి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వ్యక్తులతో మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహిస్తే కొంత ప్రయోజనం చేకూరే అవకాశాలు లేకపోలేదు. బడుల ప్రారంభానికి ముందు ఇలా మరమ్మత్తులు చేసి అలా చేతులు దులుపుకోకుండా పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన జరిగేలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం, క్రీడాసామాగ్రి, వ్యాయామ ఉపాధ్యాయులను, శిథిలా వస్థకు చేరుకున్న పాఠశాలలకు రంగులు వేయడంతో పాటు మంచినీటి సరఫరా, సకాలంలో నాణ్యత కలిగిన దుస్తులను పంపిణీ చేయడంతో పాటు షూ, టై, బెల్ట్‌లను సైతం పంపిణీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వచ్ఛందం సంస్థల ప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుంది అనడానికి విద్యార్థుల తల్లిదండ్రులకు ఏ మేరకు భరోసా కల్పిస్తారో వేచి చూడాల్సిందే.

## పట్టభద్రుల ఎమ్మెల్సీగా..బీఆర్ఎస్ అభ్యర్థి గోల్డ్ మెడలిస్ట్‌గా కావాలా.. కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్‌గా కావాలా : కేటీఆర్



చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త : రైతులు పండించిన వరి ధాన్యంకు అన్ని రకాలకు బోనస్ అందిస్తామని ప్రకటించి నేడు రైతులను మోసం చేసే విధంగా సన్నాలకే బోనస్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శుక్రవారం దామెర గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్, తాను మునుగోడులో ప్రచారం చేసిన సమయంలో మోసగాళ్ల మాటలకు మోసపోవద్దు అని చెప్పినాం కానీ కాంగ్రెస్‌కే ఓట్లు వేశారు. అప్పుడే చెప్పిన కాంగ్రెస్ కావాల్నా.. కరెంట్ కావాల్నా అని రైతులు, గీత కార్మికులు ఆలోచన చేయాలన్నారు. మునుగోడులో ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న ఫ్లోరైడ్‌ను తరిమికొట్టిన ఘనత కేసిఆర్‌ది అన్నారు. వెయ్యేండ్లు గుర్తుకు ఉండిపోయేలా యాదాద్రి దేవాలయాన్ని నిర్మించిన కేసిఆర్ ఘనత కాదా అన్నారు. ఈ విషయంపై పట్టభద్రులు ఆలోచన చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెంప చెట్టు తీర్పు అందించి బిఆర్ఎస్ బలపర్చిన రాకేష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రాకేష్‌రెడ్డి పేద కుటుంబంలో పుట్టిన రైతు బిడ్డ బిట్స్ ఫిలానీలో చదివిన వ్యక్తిని గెలిపించాలన్నారు. ఎన్నికల అపిడవిట్‌లో 54 క్రిమినల్ కేసులు ఉన్నాయని మల్లన్ననే ఎన్నికల కమిషనర్‌కు ఇచ్చిండు, బిఆర్ఎస్ అభ్యర్థి గోల్డ్ మెడలిస్ట్‌గా ఉంటే కాంగ్రెస్ అభ్యర్థి బ్లాక్ మెయిలర్‌గా ఉన్నాడన్నారు. ఎవ్వరు కావాలో తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వారంలో పూర్తి చేయాలి : పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్





చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంను వేగవంతంగా కాంటాలు చేస్తూ కొనుగోళ్లను పూర్తి చేసి కేంద్రాలను మూసివేయాలని రాష్ట్ర పంచాతయతీరాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్ అన్నారు. జిల్లా కలెక్టర్ హన్మత్ కె.జెండగ్‌తో కలిసి మండలంలోని డి.నిగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. మూడు రోజుల్లో ఉన్న ధాన్యంను కొనుగోలు చేసి మూసివేయాలన్నారు. అలాగే జిల్లాలో అధికారులు క్షేర స్థాయి పర్యవేక్షణతో ధాన్యం తూకాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా ఒక వారంలోగా కొనుగోళ్లు పూర్తి కావాలన్నారు. అనంతరం నర్సరీని సందర్శించారు. మొక్కల పెరుగుదలను పరిశీలించారు. వర్షాకాంలో నాటేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన త్రాగునీటి పనులు, టాయిలెట్స్ పనులను పరిశీలించారు. జూన్ 2వ తేదీ వరకు పెయింటింగ్‌తో సహా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చిన్నకొండూరులో చౌటుప్పల్ మహిళా సమాఖ్య ఆద్వర్యంలో నడుస్తున్న మహిళా కుట్టు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టు పనులను పరిశీలించారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే సమయానికి డ్రెస్సులు సిద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామీణాభివృద్ది శాఖ అధికారి ఎం.ఎ.కృష్ణన్, సివిల్‌సప్లై డిఎం గోపికృష్ణ, డిసిఎస్‌ఓ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జీ జిల్లా సహకార అదికారి ప్రవీణ్‌కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంపిడిఓ సందీప్‌కుమార్, డిఎల్‌పిఓ ప్రతాప్ నాయక్, డిటిసిఎస్ బాలమణి, పంచాయతీ కార్యదర్శి మోహన్ తదితరులున్నారు.

# నెంబర్ ప్లేట్ లేని వాహనాలు వినియోగిస్తే చర్యలు తప్పవు

## ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్

*మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త*

తెలంగాణ మోటర్ వెహికల్ చట్టాన్ని అనుసరించి వాహనదారుల రవాణాశాఖ నిర్దేశించిన ధృవపత్రాలతో పాటు స్పష్టంగాకనపడే నెంబర్ ప్లేట్లను వినియోగించాలని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేని వాహనాల గుర్తింపుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 30 ద్విచక్రవాహనాలను గుర్తించి రూ.7వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అదే విధంగా శబ్ధ కాలుష్యానికి కారణమైన మోటర్‌సైకిల్స్‌కు సైలెన్సర్లు మార్చి వాటిపై తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రవాణాశాఖ నిర్ధేశించిన నమోనా కలిగిన నెంబర్ ప్లేట్స్‌నిమాత్రమే వాడాలని, లైసెన్స్‌లేని వాహనాలను వాడకుండా నిబంధనలు పాటించి పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. మైనర్లకు



వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరిగితే తీవ్రంగా నష్టపోవడంతో పాటు అందుకు కారకులైన వారికి భారీ జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ నజీర్, కానిస్టేబుళ్లు క్రాంతి, నాగరాజు, బాలయ్య, రాజుయాదవ్, హోంగార్డ్స్ కోడిరెక్క కిరణ్‌కుమార్, దయాకర్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ తీరుపై వినూత్న నిరసన

*మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల పనితీరు, ఉద్యోగుల విధులను పర్యవేక్షించాల్సిన మున్సిపల్ కమిషనర్ విధులనుమరిచి అఫీస్‌లోనే టేబుల్‌పై కాళ్లుపెట్టి నిద్రిస్తున్న తీరుపై సామాజికవేత్త, సమాచారహక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు సరికొండ రుషికేశ్వర్‌రాజు, చిలుముల కొండల్, దేవులపల్లి కార్తీక్‌లు శుక్రవారం కార్యాలయం ఎదుట నిద్రించి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వస్తున్నటువంటి ఫిర్యాదుదారులని ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినకమిషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై కలెక్టర్, సిడిఎంఎ కమిషనర్ సుమోటోగా స్వీకరించి విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వ్యవహారం ప్రజలకు, ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారిందని అరోపించారు. ఈ



కార్యక్రమంలో సమాచార చట్టం సంఘం నేతలు మచ్చ మధుకర్, డివిజన్ ఉపాధ్యక్షులు మంద శేఖర్, గణేష్, అజయ్‌లున్నారు.

# ఎర్ర జెండా పార్టీలన్నీ ఏకమై ప్రజా ఉద్యమాలను సాగించాలి

## రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

*మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త*

మతోన్మాద, కుల, అర్థిక అసమానతలపై ఎర్రజెండా, నీల్‌జెండాల నాయకత్వంలో మార్క్సిజం, అంబేద్కర్ అలోచన విధానంతో ప్రజా ఉద్యమాలనుచేపట్టి బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంసిపిఐ(యూ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. శుక్రవారంమిర్యాలగూడ మండలం యద్గార్‌పల్లిలో సామ్రాజ్యవాద, పెట్టుబడి దారి విధానం ఇతర అంశాలపై శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ దేశంలో 93శాతం ఉన్న బడుగు, బలహీనవర్గాలు అర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఎర్ర జెండా పార్టీలన్నీఏకమై ప్రజా ఉద్యమాలను సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, గోనె కుమారస్వామి, పార్టీరాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, వనం




సుధాకర్, నజీర్, మంద రవి, నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, పార్టీ రాష్ట్రకమిటి సభ్యులు గుండెబోయిన చంద్రయ్య, మైనంశెట్టి రమేష్, మైత్రి రాజశేఖర్, గడ్డం నాగార్జు, మాలోతు జబ్బర్‌నాయక్, బాబురావు, పోతుగంటికాశీ, అంగడి పుష్ప, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1న, రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరంలో హనుమాన్ జయంతి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జూన్ 1వ తేదీన హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు చెబుతూ ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆలయ ట్రసస్ట శాశ్వత అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్త ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉదయం 8 గంటలకు స్వస్తివాచనంతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం దేవత ఆహ్వానం, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత దేవత ఆహ్వానం, అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారికి పంచామృత మాన్య సూక్త అభిషేకములు, అలంకారణ అష్టోత్తర శత నాగవల్లీ దళార్చనలు, వడమాల సమర్పణ, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణములు, ఆవాహిత దేవతా హవనం, మాన్యసూక హవనం, రామ తారక హోమం బలి పూర్ణాహుతి, మంగళ నీరాజనం మంత్రపుష్పములు, మహా నైవేద్య నివేదనము మహాదాశీర్వచనమ్, మధ్యాహ్నం మహా అన్నదాన ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు పిల్లలకు హనుమాన్ చాలీసా పఠణం పోటీలు, ఆంజనేయ స్వామి వారి పల్లకి సేవ





పిల్లలకు బహుమతి ప్రధానం, తీర్థప్రసాధ వితరణ కార్య క్రమాలతో ఉత్సవ సమాప్తి జరుగుతుందని తెలిపారు. ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కా ర్యక్రమం సంయుక్తంగా, సాం ప్రదాయ బద్ధంగా ఘనంగా జరగనున్నట్లు భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు. పూజలో పాల్గొనే పుణ్య దంపతులు ఉదయం 8 గంటలలోగా ఆలయానికి రావాలని, ముందుగానే సమాచారం ఇవ్వాలని, సాంప్రదాయ దుస్తులతో పూజలో పాల్గొనేవారు రావాలన్నారు.

మిర్యాలగూడ వార్త

# ఏనుగు రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

## ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ

*మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త*

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని ఎన్‌బిఅర్‌ఫౌండేషన్ చైర్మన్, నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్థ కోరారు. పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణరాష్ట్ర పుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్‌తో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుగా మండలిలోప్రజా సమస్యలపై కొట్లాడ గల సమర్థుడు రాకేష్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగార్జునాచారి, బార్‌అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వేలాద్రి, సీనియర్ న్యాయవాదులు ఎల్లయ్యయాదవ్, రవినాయక్, కొంక వెంకన్న, 1వ వార్డు ఇంచార్జి పునాటి లక్ష్మినారాయణ, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, గుడిసె దుర్గాప్రసాద్, ఎండి షోయబ్, గుండెబోయిన చందుయాదవ్, గౌస్, జేరిపోతుల రాములుగౌడ్, బాలే షహీద్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాన్ మల్లన్నను గెలిపించాలని మసీద్‌లో ప్రచారం

*మిర్యాలగూడ, మే 24 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీర్మాన్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని మసీద్‌లో శుక్రవారం నల్లగొండ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎంఎ సలీమ్ అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిజెపి, బిఅర్ఎస్‌ల అభ్యర్థులు పట్టభద్రుల ద్రోహులన్నారు. పట్టభద్రుల అత్మబంధువు తీర్మాన్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేయాలన్నారు. దేశంలో కోట్ల మందికి ఉద్యోగకల్పన చేసింది కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఎంఎ అరీఫ్, మైనార్టీ అధ్యక్షుడు గౌస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారంలో మాతమ్మ ఉత్సవాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో మాతమ్మ పండుగకు ముస్తాబయింది. శనివారం ఉదయం 10 గంటలకు పోచమ్మ బోనాలు శనివారం సాయంత్రం విగ్రహ ఊరేగింపు ఆదివారం ఉదయం మాతమ్మ బోనాలు నాలుగు గంటలకు పటాలు తొక్కించుట మాతమ్మ మేకల గాగు పట్టుట బలిచ్చుట 100 గంటలకు వనభోజనాలు, సోమవారం ఎల్లం పండుగ, ఉదయం 10 గంటలకు పుట్టకముట, సాయంత్రం 9 గంటలకు పుట్ట బంగారుకు వెళ్ళుట, మంగళవారం పండగ కార్యక్రమాలు చేపట్టి వేషధారణతో ఎల్లమ్మ కథ చెప్పడం జరుగుతుందన్నారు.



# ధార్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత

త్రిపురారం,24మే,ప్రభాతవార్త:

మానవ జన్మను సార్థకత చేసుకునేందుకు ,మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాతంత చేకూరుతుందని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలో భాగంగా జానారెడ్డి శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ పాలక మండలి,నిర్వాహకులు మంగళవా యిద్యాల ు,కోలాటాలు ,వేదపండితులు శేషవస్త్రాలు, శాలువాలు అందజేసి ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమాన్ ఫణికుమారాచార్యుల ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. యాగశాలవద్ద యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆయన వెంట ఎంపిపి అనుముల పాండమ్మ, వైస్ ఎంపిపి అవిరేండ్ల మట్టయ్య, మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఏఎంసి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైలారుశెట్టి సైదయ్య, సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మార్తి భారత్‌రెడ్డి, అనంతరెడ్డి, ధన్‌సింగ్ నాయక్, గుండెబోయిన నగేష్‌యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

త్రిపురారం,24మే,ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన రెడ్డిమళ్ల భిక్షం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని నిడమనూరు ఎఎంసి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పరామర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సైదులు, విజయ్ ,నరసింహ, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు. ఎంపిపి గౌరవ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి భిక్షం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కటుుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, నాయకులు జానయ్య, పిబి రవి, ఎస్‌కె హుస్సేన్, డాల్ నరసింహ, తదితరులు ఉన్నారు. అదేవిదంగా స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి



ఏఎంసి మాజి చైర్మన్ కామెర్ల జానయ్యతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అనంతరం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట శ్రీను, శేఖర్, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## పంట దిగుబడికి విత్తనాల ఎంపికే ముఖ్యం

### డాక్టర్ శ్రీనివాసరావు

త్రిపురారం,24మే,ప్రభాతవార్త:

భూసార పరీక్షలకు అనుగుణంగా వ్యవసాయ అధికారుల , శాస్త్రవేత్తల సూచన మేరకు విత్తనాలు ఎంపిక చేసుకోవాలని సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయ కర్త డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు ఉపయోగపడే విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలైన నాణ్యమైన విత్తనాలు అందించేందకు తక్కువ నీటి వినియోగం, స్వల్పకాలిక వంగడాలతో అధిక దిగుబడులను ఇచ్చే వంగడాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు ప్రస్తుత వానాకాలం సీజన్‌కు అవసరమైన జెజిఎల్27356( అతి సన్నరకం), కెఎన్ఎం



118, జెజిఎల్ 24423 (దొడ్డురకం) విత్తనాలు రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ ఎన్.లింగయ్య శాస్త్రవేత్తలు డాక్టర్ పల్లవి, రైతులు, తదితరులు ఉన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి జిల్లా అధ్యక్షులుగా సగ్గు లక్ష్మణ్

రాజాపేట ప్రభాతవార్త:



జాతీయ మానవ హక్కుల కమిటీ(ఎన్‌హెచ్‌ఆర్‌సి) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఉన్నత విద్యావంతులు, సామాజిక ఉద్యమకారులు సగ్గు లక్ష్మణ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక పత్రం అందించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.. సంస్థ విధివిధానాలకు అనుగుణంగా జాతీయ రాష్ట్ర కమిటీ ఆదేశాలను అనుసరించి పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన సగ్గు లక్ష్మణ్ మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జోనల్ కో కన్వీనర్ జంగిటి నరేష్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఉచిత శ్రీకాంత్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకు తీన్మార్ మల్లన్నని గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



నల్లగొండ, ఖమ్మం, వరంగల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలుకల వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, పార్టీ యూత్ అధ్యక్షుడు కలకుంట్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు గజం వంశీ, సుదగాని కిరణ్ గౌడ్, బ్యాగరి అశోక్, కూకుట్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

నూతనకల్,24మే,ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ అన్నారు. శుక్రవారం మ ండల కేంద్రంలో విలేకరులతో మా ట్లాడుతూ నల్లగొండ, ఖమ్మం ,వ రంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మె జా ర్టీతో గెలిపించాలని అన్నారు. కష్ట కాలంలో విద్యార్థులను, సామాన్య ప్రజలను తన ఛానల్ ద్వారా మేల్కోలిపి సమస్యల పరిష్కారానికి కృషి చేసి గొప్ప వ్యక్తి అని ,విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే పట్టభద్రులందరూ కలిసి 2వ క్రమ సంఖ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంలు ఎంఈవోకు అందజేత

మోతె,24మే,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో పొదుపు సంఘాల సభ్యులతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు కుట్టించిన స్కూల్ యూనిఫాంలు సుమారు 244 యూనిఫాంలను ఏపిఎం వెంకయ్య , పొదుపు సంఘాల సభ్యులు మండల ఎంఈవో గోపాలరావుకు శుక్రవారం అందించారు. జూన్ 5 నాటికి మిగిలిన యూనిఫాంలు అన్ని కుట్టించి పొదుపు సంఘం సభ్యులు అందజేస్తారని ఏపిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

మోతె,24మే,ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ ,రాఘవపురం ఎక్స్ రోడ్, కరక్కాయల గూడెం గ్రామాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కొరకు ప్రచారం నిర్వహించారు. 2వ సీరియల్ నెంబర్‌పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్యగౌడ్, మామిడి వెంకటేశ్వర్లు, కోదాడ నియోజకవర్గం యూత కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గునగంటి నాగరాజు గౌడ్, కొండూరు సత్యం, అజిత్‌రెడ్డి, కటికం బాలకృష్ణ గౌడ్, కటికం శ్రీను, నూకల అప్పిరెడ్డి, కటకం రమేష్, కొండూరు ఉపేందర్, కటికం వెంకన్న, మూర్తి గౌడ్, మాజి సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి రైతు రుణమాఫీ చేయాలి

### ఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్

ఆలేరు (ప్రభాతవార్త):

రాష్ట్రంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను 75శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని వచ్చే జూన్‌లోపే రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. స్థానిక ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడాల సోమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మామిడాల బిక్షపతి మాట్లాడుతూ.. రైతాంగానికి నకిలీ బెడద లేకుండా ప్రైవేట్ ఫర్టిలైజర్లు అమ్మే విత్తనాలు కాకుండా ప్రభుత్వమే సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పెస్టిసైడ్స్ రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం సూచనయం కావున జూన్ లోపే రైతు రుణమాఫీ చేయాలని కోరారు. అలాగే సన్నాళ్లకే బోనస్ అని ప్రకటించిన ప్రభుత్వం దొడ్డురకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లాలలో తడిసిన ధాన్యాన్ని సత్వరమే ప్రభుత్వం




కొనుగోలు చేయాలని కోరారు. అలాగే కొత్త రుణాలను సీజన్ ప్రారంభంలో రైతులకు బ్యాంకుల ద్వారా అందించేందుకు పాటుపడాలని కోరారు. పంటలకు సమగ్ర పంట బీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం మే 30, 31 తేదీలలో ఆందోళన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్ళెపు అడవయ్య, ఇక్కిరి సహదేవ్, మందడి అమరేందర్ రెడ్డి, కొత్తపేట వీరమల్లు, మారిజోడు సిద్దేశ్వర్ రెడ్డి, బాలరాజ్, ఇక్కిరిసిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్ కొట్టి వేయడాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా స్వాగతిస్తున్నాం

ఆలేరు (ప్రభాతవార్త):

పశ్చిమ బెంగాల్‌లో ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్‌ను రాష్ట్ర హైకోర్టు కొట్టి వెయ్యడాన్ని ఓబీసీ మోర్చా తరఫున స్వాగతిస్తున్నామని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కమిటీ కారి కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలేకు విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్లో ముస్లింలకు ఇచ్చిన రిజర్వేషన్లు రాష్ట్ర హైకోర్టు కొట్టి వేయడాన్ని మేము స్వాగతిస్తూ గత 2010లో ఓబీసీ కోటాల నుండి ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని 2014 పశ్చిమబెంగాల్ హైకోర్టు ఈ రిజర్వేషన్ చెల్లదు అని తీర్పు ఇచ్చినది, ఇప్పటికైనా మమతా బెనర్జీ చేసే తప్పులను అర్థం చేసుకొని ఓట్ల గురించి రిజర్వేషన్లను మార్చడం ఓబీసీ మోర్చా వ్యతిరేకిస్తుంది, అలాగే తెలుగు రాష్ట్రాలలో కూడా ఇలాంటి రిజర్వేషన్ తేవాలని గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని, ఇప్పుడున్న ప్రభుత్వాలు కూడా చేయాలని ఆలోచన ఓబీసీలు వ్యతిరేకిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ



మోర్చా అధ్యక్షులు శ్రీకాంత్ చారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల శీను, సీనియర్ నాయకులు ఎలగందుల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు, వడ్డెమ్మ నరేందర్, ఉపాధ్యక్షుడు పత్తి రాజశేఖర్, కార్యదర్శి సుంకరి సృజన్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు పూల హనుమంతు, పట్టణ హరికృష్ణ, బీజేపీ కార్యవర్గ సభ్యుడు వెలుగల వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తాం

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

గుండాల (ప్రభాతవార్త):

నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతుగా గుండాలలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిలుగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, శాసనమండలి ఎన్నికల నియోజకవర్గ ఇంచార్జ్, బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలబోతున్నారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో సాధ్యంగాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతను నట్టేట ముంచే కుట్రలు చేస్తున్న రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగులు, పట్టభద్రులు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్



పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్, గుజ్జ యుగేందర్ రావు, బీఆర్ఎస్ఎన్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, మండల పార్టీ అధ్యక్షుడు ఎండి.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ బాబు, నాయకులు మూగల శ్రీనివాస్, కోలు కొండ రాములు, రంగారెడ్డి, యూత్ నాయకులు రంజిత్ రెడ్డి, వంగూరి అనిల్, వెలిమినేటి నాగరాజు, వడపల్లి వెంకన్న, బొమ్మగాని రాజు, పందుల నరేష్, కొమ్మగళ్ల దయాకర్, అన్నపర్తి బిక్షం, మల్లారెడ్డి, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండ్లనాటి కళ నేరవేరబోతుంది ఎమ్మెల్యే కుంభం

వలిగొండ (ప్రభాతవార్త):

మూసీ పరిసర ప్రాంతాల ఎండ్లనాటి కళ నెరవేర బోతుందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వలిగొండ పట్టణం ఆరూర్ గ్రామంలో పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తీన్మార్ మల్లన్న స్థానికుడు, తుర్కపల్లి మాదాపూర్‌కు చెందిన వాడు అతని భార్యది నమాత్ పల్లి, మనమంతా స్థానికునికి పట్టం కట్టాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళన కోసం 55వేల కోట్లు మంజూరి చేయడం జరుగుతుందని, తద్వారా మూసీ నీటితో త్రాగు, సాగునీటి సమస్య తీరుతుందని అన్నారు. అదేవిధంగా ఆరూర్ గ్రామంలో జరిగిన దుర్గమ్మతల్లి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, జెడ్పీటీసి వాకిటి పద్మ అనంత



రెడ్డి, జనార్దన్ రెడ్డి, తుమ్మల యుగేందర్ రెడ్డి, గరిసె రవి, బత్తిని లింగయ్య, సహదేవ్, వైస్ ఎంపీపీ బాతరాజు, ఉమ బాలనర్సింహ, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పులిపలుపుల మహేష్

ఆలేరు (ప్రభాతవార్త):



తెలంగాణ అమెచూర్ రెస్లింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఆలేరు పట్టణానికి చెందిన పులిపలుపుల మహేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రెస్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి గుమరాజా శెట్టి ఎన్నికల అబ్జర్వర్‌గా, రిటర్డ్ జడ్జి ప్రసాదరాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో ఈ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు అహ్మద్ బిన్ హంజ అల్ జబిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.సంజయ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి ఉమేష్‌ల ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో రెస్లింగ్ పట్ల ఆసక్తి ఉన్న క్రీడాకారులకు అసోసియేషన్ ద్వారా శిక్షణ ఇప్పించి జిల్లా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులను తయారు చేస్తామని, నా ఎన్నికకు సహకరించిన అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను శాసనమండలికి పంపించాలి

### యేల్లంల సంజీవరెడ్డి

మోటకొండూర్ (ప్రభాతవార్త):



మోటకొండూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి శాసనమండలికి పంపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల స్థాయి సన్నాహక సమావేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల పరిధిలోని సికిందర్ నగర్ గ్రామంలో జరిగే వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొంత మోహన్ రెడ్డి, బుగ్గ శ్రీశైలం, ఎలిమినేటి జంగారెడ్డి, సిరబోయిన మల్లేష్ యాదవ్, వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్ రెడ్డి, ఏంపల ఎల్లారెడ్డి, వల్లాల నవీన్ యాదవ్, బోయిని ర్యూస్సీ, లక్ష్మారెడ్డి గిరిబోయిన మల్లయ్య, ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం నాయకులు ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో సంధిల భాస్కర్, రేగు సిద్ధులు, రాగిర్ కుమార్, గజ్జల రాజు, ఎర్ర గోకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మే 24 ప్రభాతవార్త

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని టిపిసిసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ ఎండి.అజీజ్ పాషా అనా న్నరు. శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్‌పాషా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అన్ని స్థాయిల ఉద్యోగులకు ప్రతినెల మొదటి తేదీలోనే జీతాలు అందించడం జరిగిందనా న్నరు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రులు, ఉద్యోగస్తులు, నిరుద్యోగులు అందరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమ్మెట సుబ్బరాజు, గొట్టె రామయ్య, ముశం సత్యనారాయణ, కోల మట్టయ్య, జకు ౖల వీరయ్య, బొడ్డు గోవిందరావు, దొంతగాని జగన్, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల కోసం సంవత్సరకాలం నుండి ఎదురు చూపులు

## వెంటనే కళ్యాణలక్ష్మికి నిధులు కేటాయించాలి

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో శు క్రవారం జరిగిన సిపిఎం, సిఐటియు మండల శాఖల సమావేశంలో మండల కార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మండలంలో సుమారుగా 130 కుటుంబాలకు కూతురు వి వాహం చేసిన తల్లిదం డ్రులకు కళ్యాణలక్ష్మి చెక్కులు రాక సంవత్స ర కాలం నుండి ఎదురు చూపులతో నిరీక్షణ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకొని కళ్యాణలక్ష్మి చెక్కులకు నిధులు కేటాయించే ఏర్పాటు చేసి లబ్దిదారులకు కళ్యా ణ లక్ష్మి చెక్కులు అందజేయాలని కోరారు. కూతురు వివాహం చేసిన తర్వాత 15 రోజుల్లోపులోనే కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేయాల్సి ఉండగా సంవత్స రం గడుస్తున్నా కళ్యాణలక్ష్మి చెక్కులు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులందరికీ బియ్యం రేషన్‌కార్డులు, వృద్ధాప్య, వితంతు, వికలాంగు ల పెన్షన్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలలో నిరుపేద కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజే శారు. ఈ కార్యక్రమాలలో శ్రీనివాస్, వెంకటరెడ్డి, శంభయ్య, ఎల్లయ య్య, కోటయ య్య, మరియమ్మ, వెం కటే శ్వరరావుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, కళ్యాణలక్ష్మి చెక్కుల లబ్దిదారులు పాల్గొన్నారు.

# పేదింటి ముస్లిం యువతి పెళ్లికి రూ.15 వేలు ఆర్థిక సహాయం

## సహాయమందించిన బైతుల్ మాల్ కమిటి

హుజూర్‌నగర్‌టౌన్ మే 24 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ ఎన్‌టిఆర్‌నగర్ కాలనీకి చెందిన పేద ముస్లిం యువతి వివాహం కొరకు హుజూర్‌నగర్ మజీద్ కమిటికి చెందిన బైతు ల్ మాల్ నిర్వాహకులు ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల చనిపోయిన షేక్ ఖలీల్ కూతురు పెళ్లికై ఆర్థిక సహాయం కొరకు వారం రోజులక్రితంఖలీల్ భార్యమున్నీ హుజూర్‌నగర్ బైతుల్ మాల కమిటీకి దరఖాసు ్త చేసుకోగా శుక్రవారం బైతుల్ మాల కమిటీ తీర్మానం చేసి వివాహానికి వివాహానికి రూ.15 వేలు యువతి తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా బైతుల్ మాల్ కమిటి సభ్యులు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుక బడిన ముస్లిం కుటుంబాలను ఆదుకోవాలని, పిల్లల చదువులకు, వివాహాలకు నిరుపేదలకు బైతుల్‌మాల్ ఎప్పుడు అండగా



ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ బైతుల్ మాల్ కమిటి అధ్యక్షులు షేక్ సలావుద్దీన్, కార్యదర్శి షేక్ అలీ, కోశాధికారి షేక్ రఫీ, సభ్యులు మహ్మద్ రజా అలీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుకను గెలిపించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్

హుజూర్‌నగర్‌టౌన్ మే 24 ప్రభాతవార్త

ప్రజా గొంతుక, ఉద్యమకారుడు తీన్మార్ మల్లన్నను గెలిపించాలని సిపిఐ రా ష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు కమ్యూనిస్ట్ పట్టభద్రుల ఒదరు మొదటి ప్రాధాన్యత ఓటువేసి మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ రా ష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ నిరుదో ్యగ యువత సమస్యలపై టిఆర్ఎస్‌ప్రభుత్వ హయాంలో పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన ్న అన్నారు. సామాను ్యలలో సామాన్యుడిగా, నాయకుడిగా ఎదిగేందుకు తీన్మార్ మల్లన ్నను



నియోజకవర్గంలో ని పట్టభద్రులందరు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీ నివాస్, సిపిఐ జిల్లా కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రమేష్, జక్కుల రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

తుర్క పల్లి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామంలో తీన్మార్ మల్లన్న మిత్ర బృందంతో కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. తీచంద్రశేఖర్, సీత నర్సి ంహులు, సుధాకర్ రెడ్డి, సీత యాదగిరి సంతోష్, సుధాకర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన మేళ్లచెరువులో, అన్ని గ్రామాలలో శుక్రవారం కాంగ్రెస్ బిసి సెల్ రాష్ట్ర నాయకులు శెట్టి రామచంద్రరావు సారథ్యంలో నల్లగొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి కట్టి చట్ట సభకు పంపాలని కోరారు. తన గళాన్నే ఆయుధంగా చేసుకొని నిరదో ్యగుల మేలు కోసం మల్లన్న పాటుపడతారన్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, పట్టభ ద్రులు పాల్గొనకక్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా గోమాతకు పూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ మే 24 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శుక్రవారం గోమాతకు గోపూ జ కార్యక్రమ ం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్యక్రమం చేశారు. గోపూజకుసహకరించిన గుమ్మిత గోవిందరెడ్డి, కీసరి దేవేంద్రాచారి, రంగరామానుజన్, పులిపాటి వెంకటేశ్వర్లు, రాజు, రాహుల్, హారికలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య ్య క్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి వెంకట చలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యు లు, యరగాని గోపాలం, సైదులు, పుష్పావతి, ఆలయ సిబ ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## మృతుడు హుస్సేన్ కుటుంబాన్ని ఆదుకోవాలి

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం రాత్రి చింతచెట్టుపై నుండి పడి మృతి చెందిన షేక్ సైదాహుస్సే న్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదు కో వాలని స్థానికప్రజా ప్రతినిధులు, మృ తుని బంధుమిత్రులు శుక్రవారం మ ండల అధికారులకు విజ్ఞప్తి చేస్తూ



వినతిపత్రాలను అందజేశారు. స్థానిక నాగులచెరువు పక్కనే ఉన ్న చింత చెట్టుపైకి ఎకి ్క కొమ్మపై నుంచి జారిపడటంతో తీవ్ర గాయాలై గురు వారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బాధిత నిరుపేద కు టుంబాన్ని అన్ని విధాలుగా ఆదు కోవాలని గ్రామపెద్దలంతా అధి కారు లను కోరారు. మృతుని అం తిమ యాత్రలో పెద్ద సంఖ్యలో బంధుమిత్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చనలు, పారాయణములు

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారి సన్నిధిన శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వా మి ఆలయంలో, మహాలక్ష్మిదేవి సన్నిధిన శుక్రవారం సందర్భంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పారా యణములు, అభిషేకములు, హారతులు, దైవ నామ స్మరణ భజనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, రంగభట్టరాచార్యులు, ప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి పవళింపు సేవా మహోత్సవం

మేళ్లచెరువు మే 24 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వెంకటరామాపురంలో, వివిధ గ్రామాలలోని పరిశ్రమ కాలనీలలోని ఆలయాలలో శుక్రవారం శ్రీలక్ష్మీనరసింహస్వామివారి జయంతి మహోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా పవళింపు సేవామహోత్స వం, సహస్రనామ అర్చనలు, పారాయణములు, అభిషేకములు, హారతులు, అన ్నప్రసాద విత రణ, పల్లకీసేవలు, గుడిసేవలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివధనుంజ యశర్మ, రంగభట్టరాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చెల్లని అవిశ్వాసానికి ఆరాటం ఎందుకు

మోత్కూర్,ప్రభాతవార్త:

మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై అవిశ్వాసానికి యాదాద్రి భువనగిరి జిల్లా డిసిఓ అధికారికి 9 మంది మెజార్టీ సభ్యులుగా డైరెక్టర్లు అవిశ్వాసానికి కోరుతూ వినతిపత్రం మంగళవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అవినీతి అక్ర మాలకు పాల్పడుతూ సంఘాన్ని తప్పుదోవ పట్టిస్తున్నరని ఆరోపిస్తూ మెజార్టీ సభ్యులు అవిశ్వాసాని కోరారు కానీ కాంగ్రెస్ పార్టీ మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌పై, అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్‌పై విశ్వాసం నోటీసులు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి తొలగించి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం పాఠకుల విధితమే.




వీటిని నిశితంగా గమనిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ కూడా తొలగిస్తారని, అప్పట్లో పుకార్లు రావడంతో జాగ్రత్త పడ్డ పాలకవర్గం గత కొద్ది రోజులుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీకి చెందిన బయన చంద్రశేఖర్, ఆకుల వెంకటేశం 17, 18, 19 మావేశాలకు హాజరు కాకపోవడంతో వారి సంఘ సభ్యత్వాన్ని రద్దు చేశారు. దీనితో చైర్మన్‌కు సంఘ డైరెక్టర్లకు గత కొద్ది రోజులుగా నూతన భవన నిర్మాణానికి రూ.65లక్షలుతో నిర్మించాలని తీర్మానం చేసి అట్టి బాధ్యతను చైర్మన్ అశోక్ రెడ్డికి సీఈఓ వరలక్ష్మికి అప్పగించారు. వాటి పనిని పూర్తి చేసి 42 లక్షల ఎంబి రికార్డును చేయించారు. అందులో రూ.39లక్షలు చిల్లర నగదు సంఘం నుండి వారికి అప్ప గించడంతో వచ్చిన డబ్బులు సంఘ డైరెక్టర్లు ఆశించారని, వాటిని ఇ వ్వకపోవడంతో తనపై నిరాధారమైన ఆరోపణ చేస్తూ చైర్మన్‌పై అ విశ్వాసానికి తీరదీపారని సంఘ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి విలేకరుల సమా వేశంలో తెలిపారు. దీనితో 13 మంది సభ్యులు ఉన్న సంఘంలో అవిశ్వాసానికి, 9 మంది సభ్యులు కచ్చితంగా ఉండాల్సిన చట్టం ఉంది, అలాంటప్పుడు ఇద్దరు సభ్యత్వం రద్దు కావడంతో విశ్వాసానికి సంతకం పెట్టిన తొమ్మిది మందిలో అవిశ్వాసానికి ఏడుగురు హాజరు కావడానికి అనుమతి ఉంటుంది. దీనితో సింగిల్ విండో చైర్మన్ ఎలా తొలగిస్తారని అంటున్నారు. ముందుగా జాగ్రత్త పడ్డ సింగల్ విండో చైర్మన్ అవిశ్వాసం తెరలేపిన కాంగ్రెస్ పార్టీకి తెలివిగా చెక్ పెట్టినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అవిశ్వాసాన్ని సరియైన బలం లేనప్పుడు అవిశ్వాసంపై ప్రతిపాదనలిచ్చి విఫలం అవడం ఎందుకని పలువురు భావిస్తున్నారు. ముందుగానే అవిశ్వాసాన్ని పెడతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు చైర్మన్‌కు లేఖలు ఇవ్వడమే కొంపముంచిందని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా అవిశ్వాసం నోటీసులు ఇచ్చినప్పటికీ మెజార్టీ నిరూపించుకుంటుందా వీగిపోతుందా వేచి చూడాల్సిందే.

# అవిశ్వాసాలపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదు

మోత్కూర్,ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీకి చెందిన చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టడం కోసం పార్టీలను మార్చి చేరికలు చేసుకుంటున్నారు తప్ప మోత్కూర్ అడ్డగూడూరు మండలాల అభివృద్ధిపై ఈ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులకు శ్రద్ధ లేదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం మోత్కూర్‌లో ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను సింగిల్విండో చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టి తొలగించడానికి ఉన్న శ్రద్ధ ఈ ప్రాంత అభివృద్ధిపై, రైతులకు ఇచ్చిన హామీలపై ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై శ్రద్ధ ఏ మాత్రం చూపడం లేదని వారు విమర్శించారు. యాసంగి వడ్లను నేటి వరకు కొనలకుండా కల్లాల వద్దనే ఉంచాలని, రైతులకు వరి ధాన్యానికి రూ.500 బోనసిస్తామని ప్రజల బాలు పలికిన కాంగ్రెస్ పార్టీ సన్న వరి ధాన్యానికే ఇస్తాననడం ఎంతవరకు సభబని వారు అన్నారు. అంతేకాకుండా రూ.2లక్షల రుణమాఫీ ఎకరానికి రూ.15వేలు రైతు బంధు ఇవ్వకుండా రైతు బీమాను కూడా తొలగించారని, ఎన్నికలు ఇచ్చిన మేనిఫెస్టోను ఎన్నికల హామీని అమలు చేయకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మోత్కూర్ మున్సిపల్ చైర్మన్‌ను అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్‌ను అవిశ్వాసం పెట్టి తొలగించారని, మోత్కూర్ విండో చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టడానికి ఎతుత్లడు వేస్తున్నారని వారు విమర్శించారు. మోత్కూర్ రోడ్డు వెడల్పులో నేటీ వరకు ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రోడ్డంతా గుంతల మయంగా మారి మోత్కూరు పట్టణమంతా దుమ్ము మయంగా మారిందని, కనీసం గుంతలు పూడ్చడానికి కూడా ప్రయత్నించని నాయకులు అవిశ్వాసంపై ఎందుకు శ్రద్ధ చూపుతున్నారని వారు దయ్యపట్టారు. ఈ సమావేశంలో కొండా సోమలు విష్ణు, గజ్జి మల్లేశం, జంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాల కొనుగోలు విషయంలో జాగ్రత్తలు పాటించాలి

శాలిగౌరారం ప్రభాతవార్త:



వానాకాలం సాగు ప్రారంభమవుతున్నందున రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాలసిన జాగ్రత్తల గురించి మండల వ్యవసాయ అధికారి, ఏఈవోలు మండలంలోని పలు గ్రామాలలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు ఎవరైనా అమ్మితే కొనుగోలు చేయరాదని, అలాగే సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరి అని ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా బీటీ విత్తనాలు అమ్మకాలు ప్రభుత్వం అనుమతి లేదని అలా అమ్మిన వారిపై కొన్న వారిపై కూడా చట్టరీత్యా నేరమని, వారిపై చర్యలు తీసుకుంటామని అవగాహన సదస్సు కార్యక్రమంలో రైతులకు తెలిపారు.

# తీన్మార్ మల్లన్న గెలుపుకై ప్రచారం

మోత్కూర్,ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహా రెడ్డి, గుండెగోని రామచంద్రు గౌడ్, అవిషెటిట అవిలుమల్లు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, గడ్డం నరసింహ, కోమటిమచ్చగిరి, బండారు వెంకట్ రెడ్డి, అవిశెట్టి సామ్మఇ, అవిశెట్టి కిరణ్, చిబ్రోయిన కొమురయ్య, సుంకిశాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.




# విత్తనాల సేకరణపై రైతులకు అవగాహన

పెన్‌పహాడ్,24మే,ప్రభాతవార్త:



వానాకాలం విత్తనాలు విత్తనాలు కొనేముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ మాచారం, నూర్జన్ పేట గ్రామాలలో శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ,పత్తి విత్తనాలు విడా ఉంటే కొనవద్దని, ప్యాకెట్‌లో ఉన్న విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కొనే విత్తనాలకు సంబందించి బిల్ తీసుకోవాలని,తీసుకున్న బిల్ మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం,బ్యాచ్,ల్యాట్ నెంబర్, రేట్ ,తయారైన తేదీ కాలం ముగిసిన తేదీ చూసుకోవాలని సూచించారు.పక్క జిల్లాలు, రాష్ట్రాలనుండి విత్తనాలు తీసుకువచ్చి ఎవరైనా నకిలి ,లూజ్ విత్తనాలు అమ్మినచో తమను ఫోన్‌లో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మనోజ్ ,గోపి , సుష్మా స్వరాజ్, సంధ్య, రేణుక, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టండి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శుక్రవారం మోత్కూర్ ఆర్యవైశ్య భవన్‌లో జరిగిన మండల ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మంచి ఆదరణ చూపారని, అలాగనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలని ఆయన కోరారు. నిరుద్యోగుల పండగ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని మంచి మెజార్టీ ఇచ్చి తీన్మార్ మల్లన్న గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పేలపూడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమలు, గుండాగోని రామచంద్ర గౌడ్, డాక్టర్ జి.లక్ష్మీ నర్సింహారెడ్డి, అంతటి నరసయ్య, అన్యపు పద్మ, ముద్దం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

-పోలింగ్ కేంద్రాల్లో నిబద్ధతతో పనిచేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు

ప్రభాతవార్త, సూర్యాపేట :



శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ప్రశాంత వాతావరణంలో జరగాలని ఆ దిశగా మైక్రో అబ్జర్వర్లు పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల 27న జరిగే శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా మైక్రో అబ్జర్వర్లతో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీ.హెచ్.ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. పోలింగ్ రోజున మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ఆ దిశగా ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ రోజున చెక్‌లిస్టు ప్రకారం ప్రతి అంశాన్ని పరిశీలించుకోవాలని, అలాగే ఓటర్లు ఎక్కువగా ఎపిక్ కార్డులు వినియోగించుకునేలా చూడాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించిన 12 గుర్తింపు కార్డులు చూపి ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయగా వాటిలో 22 కేంద్రాల్లో 88 మంది ఓటర్లు ఉన్నారని అట్టి చోట రెండు జంబో బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేపట్టనున్నట్లు సూచించారు. పోలింగ్ కేంద్రాలకు 26న నియమించిన సిబ్బందితో కేంద్రాలకు వెళ్ళాల్సి ఉంటుందని, ముఖ్యంగా ఎన్నికల్లో నియమించిన అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. తదుపరి మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలింగ్ రోజు చేపట్టే విధివిధానాలు వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారి ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం బాపూజీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, మాస్టర్ ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



దేశి శిక్షణ పొందిన వ్యవసాయ డీలర్లు రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఒక కార్యక్రమంలో వ్యవసాయం, పశుపోషణ, సెరికల్చర్, సాంకేతిక నైపుణ్యంపై దేశి( డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్) శిక్షణ పొందిన 40 మంది డీలర్లకు శిక్షణ సర్టిఫికెట్లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యమని, మీరు పొందిన శిక్షణతో రైతులకు అవసరమున్న సమాచారాన్ని, సలహాలను అందజేయాలని, విత్తన, ఎరువుల వినియోగ చట్టాలపై అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఏరువాక సైంటిస్ట్ అనిల్, ఆత్మ ఫాసిలేటర్ ఆత్మా రాములు, ఏడీఏలు పద్మావతి, వెంకటేశ్వర్లు, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు

-సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా

-అన్ని కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకటరావు

ప్రభాతవార్త, సూర్యాపేట :



జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సజావుగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డేతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, మహిళ ఓటర్లు 34176 మంది, పురుష ఓటర్లు 17321 మంది, మొత్తం 51497 మంది ఉన్నారని తెలిపారు. అదేవిధంగా 16 రూట్లలో 71 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 71 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేపడుతున్నట్లు, అలాగే 19 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయట కూడా వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 22 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, మిగతా చోట బంబో, బిగ్ సైజ్ బాక్కులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 26న పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది చేరుకుంటారని 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ ఏజెంట్లకు కేంద్రాలకు ముందుగా పంపాలని సూచించారు. అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, అలాగే ఈ నెల 25న సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలో మద్యం షాపులు పూర్తిగా బంద్ చేయాలని, సభలు, సమావేశాలు, ప్రచారాలు నిలిపివేయాలని తెలిపారు. ఎన్నికల రోజున జిల్లా అంతటా 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పోలింగ్ అనంతరం కలెక్టరేట్ రిసెప్షన్ సెంటర్‌లో అందజేయడం తదుపరి కౌంటింగ్ నిమిత్తం నల్గొండ, దుప్పలాపల్లి ఎఫ్‌సీఐలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రాహుల్‌హెగ్డే, అదనపు కలెక్టర్లు సీ.హెచ్.ప్రియాంక, బీ.ఎస్.లత, అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఎన్నికల పర్యవేక్షకుడు శ్రీనివాసరాజు, తహసిల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి టీ.కరుణాకర్‌రెడ్డి, బీజేపీ నుండి అబిద్, బీఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, సీపీయం నుంచి కోటా గోపి, బీఎస్పీ నుంచి స్టాలిన్, వైసీపీ నుంచి డీ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ నూతన ఎంపిపిగా గండికోట రాజమణి హరికృష్ణ

తిరుగండ్లపల్లితో కలిపి ఏడుగురు ఎంపిటిసి సభ్యుల మద్దతు

మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపిపి ప్రమాణ స్వీకారం

మర్రిగూడ ఎంపిపి ఎన్నికల అధికారి , జెడ్పీ డిప్యూటి సీఈవో బి.శ్రీనివాసరావు

మర్రిగూడ, 24మే,ప్రభాతవార్త:మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మర్రిగూడ ఎంపిపి ఎన్నికల అధికారి ,నల్లగొండ జెడ్పీ డిప్యూటి సీఈవో బి.శ్రీనివాసరావు ఎంపిపి ఎన్నికను నిర్వహించారు.మండలంలో మొత్తం 11 మంది ఎంపిటిసి సభ్యులు ఉన్నారు. నూతన ఎంపిపి ఎన్నికకు 6మంది ఎంపిటిసి సభ్యుల కోరం అవసరం ఉంది.ఎంపిపి ఎన్నికకు 7గురు ఎంపిటిసిలు హాజరయ్యారు. తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ, శివన్నగూడెం ఎంపిటిసి దాసరి మమత గోపాల్, రాంరెడ్డిపల్లి ఎంపిటిసి వెన్నమనేని శోభ రవీందర్‌రావు,దామెర భీమనపల్లి ఎంపిటిసి చిలువేరు విష్ణు,అంతంపేట ఎంపిటిసి నేనావత్ బంతిలాల్ నాయక్, లెంకలపల్లి ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, కుదాభక్షపల్లి ఎంపిటిసి తుమ్మల వరప్రసాద్‌లు హాజరయ్యారు. నూతన ఎంపిపిగా గండికోట రాజమణి హరికృష్ణను అంతంపేట ఎంపిటిసి నేనావత్ బంతిలాల్ నాయక్ ప్రతిపాదించగా, దామెర భీమనపల్లి ఎంపిటిసి చిలువేరు విష్ణు బలపరిచారు.6మంది ఎంపిటిసి సభ్యుల మద్దతుతో గండికోట రాజమణి హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ,కోఆప్షన్ మెంబర్ ఎండి యాకూబ్,



నలుగురు ఎంపిటిసిలు మర్రిగూడ ఎంపిటిసి కట్కూరి వెంకటేష్‌గౌడ్, వట్టిపల్లి ఎంపిటిసి మెండు వెంకట్రామ్ రెడ్డి, యరగండ్ల ఎంపిటిసి దంటు జ్యోతి జగదీశ్వర్, నామవరం ఎంపిటిసి ఊరిపక్క సరితా నాగేష్ లు గైర్హాజరయ్యారు. అనంతరం జెడ్పీ డిప్యూటి సిఈవో బి.శ్రీనివాసరావు, ఎంపిడివో జిని మున్నయ్య నూతన ఎంపిపి గండికోట రాజమణిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. జూలై 3వ తేదీ వరకు ఎంపిపి పదవి కాలం ఉన్నట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. నాడు కాంగ్రెస్ ఎంపిపిగా బిజెపి నుండి కాంగ్రెస్‌లోకి పార్టీ మారుతూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో సామాజిక వర్గంగా ఎంపిపిగా ఎన్నుకోబడ్డారు. టిఆర్ఎస్ అధికార పార్టీలోకి మారడంతో కాంగ్రెస్ పార్టీ సభ్యుల బలం తగ్గింది.అయితే కూడా ఎంపిపి మెండు మోహన్‌రెడ్డిపై అవిశ్వాసాన్ని పునాదిరాళ్లు వేసి కొనసాగించిన తీరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట ఒక సంవత్సరం పాటు కృషి చేసిన ఫలితం కూడా చివరకు టిఆర్ఎస్ పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకి రావడం కండువా కప్పుకొని మునుగోడు ఎమ్మెల్యే అండదండలతో ల సమస్యలను పట్టించుకోని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి రైతుల పట్ల కపట ప్రేమ వలకబోస్తున్నాడని ఎద్దేవ చేశారు.





## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- ఎస్ఐ గోపాల్‌రావు

నిడమనూరు, మే 24, ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని ఎస్ఐ గోపాల్‌రావు అన్నారు. శుక్రవారం నిడమనూరు మండల కేంద్రంలో కబడ్డీ కోర్టు గ్రౌండ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ఉచిత శిక్షణను గ్రామంలోని విద్యార్థులు, పెద్దలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఉపాధికి క్రీడలు తోడ్పడుతాయన్నారు. స్టడీతో పాటు ప్రతి విద్యార్థులు క్రీడలను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ అంకయ్య, కబడ్డీ కోచ్ ఎండి సయ్యద్, గ్రాండ్ కమిటీ మెంబర్స్ చాపల వెంకటరెడ్డి, పోలె యాదగిరి, పెదమాం రాజు, బొల్లం రవి, సీనియర్ కబడ్డీ ప్లేయర్ బిజిలి అశోక్, శేషరాజు దాసు, ఉన్నం ఈశ్వర్, వెంపటి శంకర్, ఉన్నం శంకర్, కరుణాకర్, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు ఉన్నారు.



# అ భూత కల్పనలతో అధికారంలోకి





మొదటి పేజీ తరువాయి

నకిరేకల్, చౌటుప్పల్, దేవరకొండలో నిర్వహించిన పట్టభద్రుల సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. పార్టీలో, పదవుల్లో యువతకు, విద్యావంతులకు ప్రాధాన్యత కల్పించామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. ఒకప్పుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్తో ఎంతోమంది బాధపడుతుంటే గుర్తించిన కేసీఆర్ నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించారన్నారు. తులం బంగారం ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తులం ఇనుము కూడా ఇవ్వలేకపోయారన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్తున్న ముఖ్యమంత్రిని రేవంత్ రెడ్డి నే చూశానన్నారు. సమస్యలను అధిగమించాల్సింది పోయి మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గట్టి దెబ్బ కొట్టి మట్టి కనిపించాలని అన్నారు. పట్టభద్రులు కొట్టే దెబ్బకు కాంగ్రెస్ కోలుకోవద్దన్నారు. గ్రాడ్యుయేట్స్ ఆలోచించి నిర్ణయం తీసుకోకపోతే రాకేష్ రెడ్డిని గెలిపించకపోతే రానున్న రోజుల్లో బాధపడాల్సి వస్తుందన్నారు. యువకుడు విద్యావంతుడైన రాకేష్ రెడ్డి ఉననతన ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చినందున ఆదరించాలన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని నేటికి అమలు చేయలేదన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా అబద్ధాలు ఆడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశుళ్ల మాద ఓట్లు వేసి పూటకో అబద్ధం ఆడడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారన్నారు. జీవో 46ను రద్దు చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్ధపడ్డప్పటికీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతము 46 జీవోను రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. ప్రజలు పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని, భారీ మెజార్టీతో రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పెద్ద ఎత్తున పట్టభద్రులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్,క మాజీ ఎమ్మెలేనయలు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్ కుమార్, నాయకులు చెరుకు సుధాకర్, క్యామ మల్లేష్, బల్రాజ్ యాదవ్, సందీప్ రెడ్డి, రాంబాబు యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఈ నెల 27న ప్రత్యేక క్యాజువల్ లీవ్



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** ఓటు హక్కు ఉన్న ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక సంస్థల్లో పని చేసే పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆయా యాజమాన్యాలు వెసులుబాటు కల్పించాలి- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన. ఈ నెల 27న ఉదయం 8 గం నుండి సాయంత్రం 4 గంటల వరకు వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గంలో ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 27న శాసనమండలి ఉప ఎన్నికకు జరిగే పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునేందుకుగాను యాజమాన్యాలు, వాణిజ్య సంస్థలు పారిశ్రామక సంస్థలలో పనిచేసే ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పారిశ్రమక సంస్థలు వారి ఉద్యోగులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలి

జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ ముందు 48 గంటలు సైలెంట్ పిరియడ్. వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకొనుటకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని, పోలింగ్ ముందు 48 గంటలు తేది 25-05-2024 సాయంత్రం 4 గంటల నుండి తేది 27 -05-2024 పోలింగ్ ముగిసే వరకు సైలెంట పీరియడ్ ఉంటుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో యం.ఎల్.సి ఎన్నికలకు సంబందించిన సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవ్వరూ 5 గురి కంటే ఎక్కువ గుంపులుగా ఉండ కూడదని అన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసి నగదు, మధ్యం, ఇతర వస్తువుల రవాణా పై మరింత సకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎవరైన ఓటర్లను ఆకర్షించేందుకు ఉచిత పంపిణీలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన పిర్యాదులు సి.విజిల్ ఆప్ ద్వారా పిరానయదు చేయగలరని అన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుండే ప్రతీ ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమావేశాలు, ఇంటింటా ప్రచారం లాంటివి చేయవద్దని అన్నారు. వేరే నియోజకవర్గం నుండి ప్రచారానికి వచ్చిన వాళ్లు స్థానికంగా ఏవ్వరూ ఉండకూడద్దని, లాడ్జిలు, గెస్ట్ హౌస్‌లు, హోటళ్లలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ పార్టీల వారు తేది 25-05-2024 సాయంత్రం 4 గంటలలోపు ఖాళీ చేసి వెళ్లిపోవాలని అన్నారు. అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు హక్కులేని వ్యక్తులు బసచేయడానికి వస్తే వారి గురించి సంబంధిత పోలీసులకు తెలియజేయాలి. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, పై నిబంధనలను ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఉల్లంఘించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ఎరువుల రేక్ పాయింట్ ఏర్పాటు కావడం హర్షనీయం

జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



**భువనగిరి ప్రభాతవార్త:** నాగిరెడ్డిపల్లి వేర్ హౌజింగ్ గోదాములో ఎరువుల రేక్ పాయింట్ ఏర్పాటు కావడం వలన రైతులకు సకాలంలో ఎరువులు అందుతాయని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లిలోని గోదాములో ఎల్ఎన్ఎస్ ఇన్ ఫ్రా వారి ఎరువుల రేక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రైతులకు సకాలంలో ఎరువులు అందించేందుకు ఎరువుల రేక్ పాయింట్ మంజూరు కావడానికి, సహకరించిన అందరికీ, కోరమాండల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎల్ఎన్ఎస్ ఇన్ ఫ్రా వారు రేక్ పాయింట్‌ను విజయవంతంగా నడిపించాలన్నారు. జిల్లాలో నాలుగున్నర లక్షల ఎకరాల వరకు సాగు చేయబడుతుందని, అందుకోసం 80 వేల మెట్రిక్ టన్నుల ఎరువులకు పైగా అవసరమవుతాయని, ఇంతవరకు ఉమ్మడి జిల్లా మిర్యాలగూడ రేక్ పాయింట్ నుండి, సనత్ నగర్ రేక్ పాయింట్ నుండి ఎరువులు వచ్చేవని, ఇప్పుడు మన జిల్లాలో రైతాంగానికి దగ్గరగా వచ్చిందని, తద్వారా రైతులు సకాలంలో ఎరువులు పొందవచ్చునని తెలిపారు. శాస్త్రవేత్తలు చెప్పిన ప్రకారం సకాలంలో పంటకు కావలసిన మేరకు మాత్రమే ఎరువులు వాడితే భూసారం సమత్యులత ఉంటుందని, రైతు వేదికల ద్వారా వ్యవసాయ అధికారులు ఎరువులు, క్రిమి సంహారక మందులపై అవగాహన కలిగిస్తున్నారని తెలిపారు. రైతులు రాబోయే వానాకాలం పంటలకు ఇప్పటి నుండే ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఆథరైజ్డ్ డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు ఖరీదు చేయాలని, తప్పనిసరిగా బిల్లులు, రశీదులు తీసుకోవాలని, సీజన్ పూర్తయ్యే వరకు రశీదులు దగ్గర ఉంచుకోవాలని, పంటకు సంబంధించి ఏమైనా నష్టం వాటిల్లితే వాటి ద్వారా చర్యలు తీసుకోవచ్చునని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరు గతంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ పనిచేసినప్పుడు రేక్ పాయింట్ జిల్లాకు రావడానికి కృషి చేశారని, ప్రస్తుతం జిల్లా కలెక్టరు హోదాలో ప్రారంభించడం చాలా అభినందించదగ్గ విషయమన్నారు. జిల్లాకు ఎరువుల రేక్ పాయింట్ రావడం వలన రైతులకు సమయం కలిసివస్తుందని, బస్తాకు ధర కూడా తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎన్ఎస్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టరు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్, కోరమాండల్ ఇంటర్నేషల్ లిమిటెడ్ వైస్ చైర్మన్ భాస్కర రెడ్డి, కోరమాండల్ లాజిస్టిక్స్ రిజినల్ మేనేజరు శేషుకుమార్, కోరమాండల్ డిజిఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో మెజార్టీ పార్లమెంట్ స్థానాల్లో బిజెపి గెలుపు ఖాయం : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

**చౌటుప్పల్, మే 24 ప్రభాతవార్త :** దేశంలో ప్రధానిగా మోడీని లేని దేశాన్ని ప్రజలు ఊహించుకోలేరని, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం వెళ్తున్న బండి సంజయ్ కొయ్యలగూడెంలోని విలేజ్ ఆహారం హోటల్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశంలో మోడీ చరిష్మా, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అందించిన తోడ్పాటుతో తెలంగాణలో బిజెపి గెలుపు ఖాయమన్నారు. బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓట్లు వేశారని, వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ విస్మరించిందన్నారు. బిఆర్ఎస్‌తో పోరాడింది బిజెపి అని, నేడు కాంగ్రెస్‌తో పోరాడేది బిజెపినే అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నేతలు గంగిడి మనోహర్‌రెడ్డి, ప్రకాష్, రామనగోని శంకర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, దూడల భిక్షం, కాయితి రమేష్‌గౌడ్, తదితరులున్నారు.



# సమయపాలన, అజమాయిషి లేదు వైద్య సేవలు ఎలా

## పెంచికల్‌దిన్న వైద్యాధికారిపై మండల సమావేశం ఆగ్రహం




నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేం ద్రం వైదా ్యధికారి సమయపాలన, అజమాయిషి లేకపోవడంతో వైద్య సేవలు ఎలా అందుతాయని మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపిలకు మళ్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన మండల పరిషత్ సర్వ సభ ్య సమావేశం నిర్వహించారు. పెంచికల్‌దిన్న వైద్యాధికారి సీతామహాలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతినిత్యం హాజరు కాకపోవడం, సమయపాలన పాటించక పోవడంతో ప్రజలకు వైద్యసేవలు అందించడంలో పెంచికల్‌దిన్న ఆరోగ్యకేంద్రం తీవ్రవైఫల్యం చెందుతుందని ఎంపిటిసి సభ్యుడు య ల్లబోయిన లింగయ్య సమావేశం దృష్టికి తెచ్చారు. వైద్యాధికారి సమయపాలన పాటించడం లేదని ఇటీవల డిఎంహెచ్‌వో వైద్యాధికారి సీతామహాలక్ష్మికి షోకాజ్ నోటీసులు కూడా జారీ చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. క్రిందిస్థాయి ఉద్యోగులపై అజమాయిషీ లోపించిన కారణంగా ప్రభుత్వం నుండి సరఫరా అయిన మందు లు ఆర్ఎంపి వైద్యులకు అమ్ముకుంటున్నట్లు ఆరోపణలు కూడా వచ్చాయని సమావేశం దృష్టికి తెచ్చారు. జడ్‌పిటిసి రాపోలు నర స్రయ్య వైద్యాధికారి సీతామహాలక్ష్మి ని గతంలో ఈ విషయం దృష్టికి వచ్చిందని ప్రశ్నించగా అటువంటిది ఏమీ లేదని, అన్ని ఆరోపణలే అని ఉద్యోగ బాధ్యతలో బాగంగా తాను సబ్ సెంటర్లను సం దర్శించినపుడు డిఎంహెచ్‌వో ఆస్పత్రిని సందర్శించారని ఈ మేరకు జిల్లా అధికారికి సంజాయిషీ ఇచ్చినట్లు పేరొ ్కన్నారు. నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధి కారి నాగిని మాట్లాడుతూ నేరేడుచర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నిరకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని రకాల మందులు సైతం అందుబాటులో ఉన్నాయని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు ప్రచారంచేసి సాధారణ డెలివరీలకై సిఫారసు చేయాలని కోరారు.

# ప్రమాదం అంచుల్లో కరెంట్ తీగలు

## - విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం

## - ప్రమాదకరంగా ఉన్న తీగలు తొలగించాలని ప్రజలు ఎదురుచూపు

తుంగతుర్తి, మే 24 ప్రభాతవార్త:

చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందనంగా విదు ్యత్ శాఖ అధికారులకు అచ్చుగుద్దినట్లు వర్తిస్తుంది. ఎందుకంటే ఆ ఊర్లో పొలాల మధ్యలో కింది నుంచి 11కేవీ అండర్ డబుల్ లైన్ ఎల్‌టి వైర్లు వెళ్లుతూ చూసుకోకపోతే పెను ప్రమాదం తప్పేదేలా. వివరాల్లోకి వెళ్లితే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన రైతు తన పొలంలో ఎల్‌టి వైర్లు చాలా కింది నుంచి వెళ్లుతుండటంతో రైతు గుండగాని కొమరెల్లి కరెంట్ అధికారులకు లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని వాపోయారు. ఆకస్మాత్తుగా తెలియకుండా చేతులు గాని,ట్రాక్టర్ సైలెన్సర్ గాని, మిషన్ గాని తగిలితే తప్ప స్పందించరా అని రైతు సంబంధిత అధికారులను ప్రజా ప్రజా ప్రతిభకు వేదికగా అడిగాడు. ప్రజా ప్రతిభకు తెలిపిన వివరాల ప్రకారం లైన్‌మెన్‌కు పలుమార్లు చెబితే ఏదో ఒక సాకుతో తప్పించుకుంటున్నాడని పొలందున్నతున్న సమయంలో ఎక్కడ కరెంట్ తీగలు తాకుతాయో అని భయంభయంగా ఉందని రైతు చెప్పారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రమాదం జరిగిన తరువాత చర్యలు తీసుకుకే కంటే ప్రమాదం జరగక ముందు చర్యలు తీసుకుంటే బాగుంటుందని రైతు తన గోడును వ్యక్తం చేశాడు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ప్రచారం

## - ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తుంగతుర్తి, మే 24 ప్రభాతవార్త:

వరంగల్ - ఖమ్మం - నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను పట్టభద్రుల అత్యంత మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒరుగంటి సత్యనారాయణ, పెండెం రామ్మూర్తి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ మంత్రి రాంరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోను మండల పరిధిలోని వెంపటి, అన్నారం, కొత్తగూడెం, గొట్టిపర్తి, రావులపల్లి తదితర గ్రామాలల్లో తీన్మార్ మల్లన్న గెలుపు కోసం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై ప్రశ్నించే గొంతుగా రాజీలేని పోరాటం చేసిన ధైర్యశాలి మల్లన్న అని కొనియాడారు. బీఆర్ఎస్ అవినీతిని ప్రశ్నించినందుకు ఆనాటి ప్రభుత్వం మల్లన ్నపై 58 అక్రమ కేసులు పెట్టించిందని తన క్యూ న్యూస్ ఛానల్‌ను ధ్వంసం చేయించిందని అయినా బీఆర్ఎస్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం నిరుద్యోగ యువత కోసం ఆయన ప్రశ్నించే గొంతుకగా మారాడని అన్నారు. విద్యావంతులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ బీఆర్ఎస్ బూటకపు మాటలను పట్టభద్రుడు నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నల్లు రామచంద్రారెడ్డి, చింతకుంట్ల వెంకన్న, చిలుకల వెంకన్న, కేతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, గంగరాజు యాదవ్, యాకయ్య, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, కటక ముప్పలయ్య, కటకం వెంకటేశ్వర్లు, కటకం సూరయ్య, కటకం ముప్పలయ్య, కటకం శ్రీను, ముత్యాల వెంకన్న, కొండ రాజు, అక్కినపల్లి నరేష్, రాములు, అబ్దుల్, నరేష్, బొంకురి సుమన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

## మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్

కొండమల్లేపల్లి, మే 24 ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్ అన్నారు. కొండమల్లేపల్లిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మెల్సీ ఉప ఎనికలలో భాగంగా ఆయన దేవరకొండ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. కాబట్టి కా ంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలిపించుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. దేశంలో 45శాతం నిరుద్యోగులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నుండి పోరాట పటిమ గలిగిన తీన్మార్ మల్లన్నను గెలిపించుకుంటే నిరుద్యోగ వ్యవస్థపై పోరాడుతున్నారని అన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో సుమారు 10,200మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని అందులో దాదాపు 80శాతం కా ంగ్రెస్ పార్టీకే పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరు వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, కైసర్ ఖాన్, కొడిదాల వెంకటయ్య, కిరణ్, ఎలిమినేట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా, వ్యక్తి మృతి

హుజూర్‌నగర్‌రూరల్ మే 24 ప్రభాతవార్త

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్ పట్టణపరిధిలో చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్ఐ జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ పట్టణ పరిధిలోని మగ్దూమ్‌నగర్ గ్రామానికి చెందిన జడ నాగయ్య (45) తన ట్రాక్టర్‌తో పోతిరేనికుంట చెరువునుండి తన సొంత వ్యవసాయ పొలానికి మట్టి తోలుతూ మధ్యాహ్నం సమయంలో మెరిగ గురవయ్య పొలం వద్దకు రాగానే ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో నాగయ్య తలకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్క ్డే మృతి చెందాడు. మృతుని చిన్న కుమారుడు జడ భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు




# బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పెద్దవూర, మే 24 ప్రభాతవార్త:




నేనున్నానంటూ భరోసా కల్పించడం మనోధైర్యం అండగా ఉంటూ అన్ని ఆదుకుంటా అని అంత్యక్రియలు అనంతరం భోజనాలను బుసిరెడ్డియ ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పంపించారు. శుక్రవారం పెద్దవూర మండలం కోమటికుంట తండా గిరిజన కులస్తులు అయినటు వంటి రమావత్ నాను స్వర్గస్తులైయ్యారని తెలియగానే ఆ కుటుంబానికి బుసిరెడ్డి ఫౌండేషన్ అంత్యక్రియలు అనంతరం భోజనాలు పంపించడం జరిగింది. బుసిరెడ్డి నలుగురిని ఆదరిద్దాం అనే సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెజీఎన్ క్లాత్ బజారును ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి, మే 24 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డు నందు గల పోస్టు ఆఫీస్ కార్యాలయంలో సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేజీఎన్ క్లాత్ బజారును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్పీటీసీ సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, అశ్విన్‌రెడ్డి, కందుల వెంకట్‌రెడ్డి, నజీర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాలక్ష్మి యాగం

మఠంపల్లి మే 24 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆలయంలో శ్రీసూక్త సహిత మహాలక్ష్మి యాగం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ బొర్రా వాసుదేవాచార్యులు, దేవాలయ అర్చకులు, వైఖానస ఆగమ పండితులచే శాస్రోక్తంగా ఉదయం ఆలయంలో ప్రాతః కాలార్చన, సుప్రభాతం, ద్రవిడ ప్రబంధన సేవాకాలం, మూలవిరాట్‌కు అభిషేకం, అర్చనలు, ప్రబోధి, మంత్రపుష్ప నీరాజనములు, శ్రీరాజ్యలక్ష్మి అమ్మవారికి సహస్రస సంకుమార్చన, శ్రీసూక్త సహిత మహాలక్ష్మియాగం శాస్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం 5గం.లకు శ్రీస్వామివారికి కృష్ణానదిలో హంసవాహన ఉత్సవం, సప్తర్షిపూజ, సదస్య మహోత్సవం, మహదాశీర్వచనం, ఫల ప్రదాన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరు కళ్యాణ మహోత్సవాలు, శుక్రవారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని పూజా కార్య క్రమాలలో పాల్గొని తరించారు. ఈ



కార్యక్రమాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు, అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, రామాచార్యులు, బ్రహ్మచార్యులు, పద్మనాభాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మృతి చెందిన నిరుపేద కుటుంబానికి లయన్స్ క్లబ్ చేయూత

నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త



నేరేడుచర్లలో అనారోగ్యంతో మృతి చెందిన పేద కుటుంబానికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసి చేయూతనిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో అనారోగ్యంతో మృతి చెందిన దివ్యాంగుడైన పెద్దపంగు అచ్చయ్య కుటుంబం దీనావస్థలో ఉండగా గమనించిన లయన్స్ క్లబ్ సభ్యులు రూ.10 వేలు సమీకరించి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎప్పుడు మానవతా దృక్పథంతో స్పందిస్తూ సేవలం దిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి రామస్వామి, సభ్యులు షేక్ యూసుఫ్, వెంకన్న, చిత్రం విశ్వనాథ్, ఖాదర్‌బాషా, మచ్చ సైదులు, మోహన్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

త్రిపురారం,24మే,ప్రభాతవార్త:

గ్రామాలలో నెలకొన్న ప్రధాన సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు అన్నారు. శుక్రవారం మండలంలోని అల్వాలపాడు ,అంజనపల్లి, లచ్చతండా గ్రామాలలోని వన నర్సరీలు, స్మశానవాటికలు, పల్లె ప్రకృతి వనాలు, పాఠశాలలు, క్రీడా ప్రాంగణాలను ఎంపీవో కోడిరెక్క రాజేంద్రకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యదర్శులు అశోక్, రజియా సుల్తానా, హరితలతో ఆయా పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా ,పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఉపాధిహామీ పనులు తదితర అంశాలలో క్షేత్ర స్థాయిలో తరచూ పరిశీలన చేసి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల సహకారంతో ఆయా శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పాఠశాలలో పారిశుధ్య పనులు పంచాయతీలు చేపట్టాలని



,పాఠశాలల పున: ప్రారంభం నాటికి వాటిని శుభ్రంగా ఉంచాలన్నారు. విధులపట్ల కార్యదర్శులందరూ వారివారి గ్రామాలలో రోజువారిగా క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలన్నారు. హరిత హారానికి అవసరమైన మొక్కలను పంపిణీకి సిద్ధంగా ఉంచాలన్నారు.

# గంగోత్రి ఆస్పత్రిని తనిఖీ చేసిన డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో

నేరేడుచర్ల మే 24 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని గంగోత్రి ఆస్పత్రిని శుక్రవారం సాయంత్రం జిల్లా ఉపవైద్యాధికారి చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఓపి, ఐపి ల్యాబ్‌లను రికార్డులు తనిఖీచేసి పలు సూచనలు చేశారు. ఆయన వెంట నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు పున్న నాగిని, సౌమశ్రీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆఫీసర్ శ్రీనివాసులు ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

వేములపల్లి ప్రభాతవార్త:



ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ వేములపల్లి మండల అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపు కోసం మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికలలో గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అనేక పార్టీలు మారి అనేకమందిని బ్లాక్ మెయిల్ చేసి నిరుద్యోగుల్ని మోసం చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసిన ప్రేమేందర్ రెడ్డిని గెలిపించి ప్రశ్నించే గొంతును కౌన్సిల్లోకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, జవ్వాజి సత్యనారాయణ యాదవ్, కర్ర దామోదర్ రెడ్డి, పందిరి భాగ్యమ్మ, చిర్ర లక్ష్మి, కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

రానున్న వానకాలం వ్యవసాయ సాగుకు అవసరమైన విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండి నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని మాడ్గులపల్లి మండల వ్యవసాయధికారి దీరావత్ సైదానాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కుక్కడం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో విత్తనాలు కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి షాకిరా బేగంతోపాటు ఎఈఓ, రైతులు పాల్గొన్నారు.

# నల్లమల గిరిప్రసాద్ ఆశయాలను సాధించాలి

మోత్కూర్,ప్రభాతవార్త:




తెలంగాణ ఆయుధ పోరాట యోధుడు, భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ 27వ వర్ధంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కేఆర్ భవన్‌లో శుక్రవారం నల్లమల్ల గిరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో అవిశ్రాంతిగా పోరాటం చేసిన పార్టీ కార్యదర్శిగా అనేక సేవలు అందించిన గిరి ప్రసాద్ ఆశయా సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశి కంటి లక్ష్మీ నరసయ్య, గీతా పనివాళ్ళ సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మోత్కూరు పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు, బీసీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

శాలిగౌరారం ప్రభాతవార్త:



నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాలిగౌరారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత నాదేనని అన్నారు. ఎన్నికల కోడ్ ఉంది కానీ మండలాన్ని అభివృద్ధి బాటలు నడిపిస్తానని, ఇటుకులపాడు రోడ్డును పూర్తి చేస్తానని తెలిపారు. ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానని కేసీఆర్‌పై పోరాటం చేసిన ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.